

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 5 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 22






# నిమజ్జనానికి వేళాయే



నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు నేడు గంగ ఒడిలోకి

నిమజ్జన శోభాయాత్ర కు సిద్దమైన ఉత్సవ కమిటీలు

బందోబస్తుకు 2100 మంది పోలీసులు

సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలు, క్రేన్లు ఏర్పాటు

నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సిపి, కలెక్టర్లు

గణనాథుడి వీడ్కోలుకు సర్వం సిద్ధం



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ నవరాత్రులు ఘనమైన పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరేందుకు సిద్ధమయ్యాడు. నేటి నిమజ్జన కార్యక్ర మానికి అంతా రెడీ చేశారు. డప్పు చప్పుళ్ల, శోభాయాత్రతో వీడ్కోలు పలికేందుకు ప్రజలు సన్నద్ధం అయ్యారు నిమజ్జన శోభ యాత్రకు ఉత్సవ కమిటీలు సిద్దమయ్యాయి. ఉమ్మడి

మిగతా 2లో..

## నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా ఏర్పాట్లు

నగర మేయర్ గుండు సుధారాణి

సిపి, కలెక్టర్, కమీషనర్ లతో కలిసి నిమజ్జన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మేయర్

వరంగల్, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య : బల్దియా పరిధి లో నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. సోమవారం వరంగల్ జిల్లా పరిధి చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద సిటీ

మిగతా 6లో..



## యూరియా ఇవ్వాలంటూ

# రైతుల ఆగ్రహం

ఆగ్రోస్ పై రాళ్లదాడి

దుకాణం ఎదుట మంట పెట్టి రైతుల నిరసన

తీరని రైతుల యూరియా కష్టాలు

జిల్లా కేంద్రంలోని ఇల్లందు రోడ్డు లో గల మన గ్రోమోర్ సెంటర్ పై రాళ్లు రువ్విన రైతులు

దుకాణం ఎదుట మంట పెట్టి రైతుల నిరసన




మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య): ప్రభుత్వం యూరియా బస్తాలు మంజూరు చేసిన దుకాణదారులు ఇవ్వడం లేదని ఆగ్రహం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఇల్లందు రోడ్డు లో గల మన గ్రోమోర్ సెంటర్ పై రైతులు రాళ్లు రువ్విన సంఘటన జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది.మహబూబాబాద్ మండలం లోని పలు గ్రామాలకు చెందిన రైతులు ఉదయం నుండి పడిగాపులు పడుతున్నామని, మన

మిగతా 2లో..

## గణేష్ శోభయాత్ర కోసం

# పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్




హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేటు పరిధిలోని సెంట్రల్, ఈస్ట్,వెస్ట్ జోన్ల పరిధిలోని అన్ని గణేష్ నిమజ్జనోత్సం శోభయాత్ర సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. గణేష్ నిమజ్జనోత్సవ శోభయాత్ర

మిగతా 2లో..



# యూరియా ఇవ్వాలంటూ రైతుల ఆగ్రహం



మొదటి పేజీ తరువాయి..

గ్రోమోర్ ఎరువుల దుకాణం తెరవలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.యూరియా బస్తాల ను గోదాం నిల్వ ఉంచారని భారీగా గోదాం వద్దకు రైతులు తరలి వెళ్లారు. గోదాం కు తాళం వేసి ఉండటంతో,తాళం పగల గొట్టే ప్రయత్నం చేశారు.ప్రభుత్వం యూరియా బస్తాలు మంజూరు చేసిన దుకాణదారులు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ మన గ్రోమోర్ సెంటర్ పై రాళ్లు రువ్వారు.రైతులకు యూరియా కష్టాలు తిరడం లేదు, గత 20 రోజులుగా బస్తాల కోసం సహకార సంఘం, మన గ్రోమో ర్, కొన్ని గ్రామాలలో గ్రోమోర్ సెంటర్ల వద్ద. రైతులు పని వదులు కొని కాపు కాస్తున్న యూరియా దొరకలేదు. అయినా తీరని కష్టాలు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మరోసారి యూరియా కోసం రైతులు ఆందోళన చేపట్టారు. వ్యవసాయ మార్కెట్ సమీపంలోనే, సూర్య టాకీస్ ప్రాంతంలో ఉన్న మన గ్రోమోర్ ఫెర్టిలైజర్స్ షాపులో యూరియా బస్తాలు ఇస్తాలని, సమాచారం తెలుసుకున్న రైతులు. పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని, లైన్లో గంటల తరబడి వేచి ఉన్నారు. దీంతో షాపు యజమాని సమయానికి స్పందించకపోవడం, పక్కనే ఉన్న గోడౌన్స్ లో ఉన్న బస్తాలను ఎలాగ నైనా తీసుకెళ్లాలని, రైతులు ప్రయత్నించి షెటర్ తాళం పగల కొట్టి, బస్తాలను తీసుకెళ్లే గ్రామంలో టౌన్ పోలీసులు రంగ ప్రవేశం చేసి, రైతులను అడ్డుకున్నారు. ఆ క్రమంలో ఫెర్టిలైజర్ దుకాణం ముందు కర్రలు వేసి మంట పెట్టారు. దీంతో పోలీసులు అడ్డుకొని, యూరియా బస్తాలను పంపిణీ చేయించారు. దింతో ఆందోళన సద్దుమణిగింది.

# గణేష్ శోభయాత్ర కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

శాంతియుతంగా సజావుగా నిర్వహించేదుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, వరంగల్ కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ల పరిధిలో నలుగురు డిసిపిలు, ఇద్దరు అదనపు డిసిపిలు, 15 మంది ఏసిపిలు, 53 మంది ఇన్స్పెక్టర్లు, 70 మంది ఎస్.ఐలుతో పాటు ఏ.ఎస్.ఐ, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల కానిస్టేబుళ్ళు, హోంగారడ్స్ తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇందులో ప్రత్యేకించి ట్రై సిటి పరిదిలో మొత్తం 1600 మందికి పైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని, శోభయాత్రతో పాటు నిరమజ్జనోత్సవం సజావు కోనసాగేందుకు పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా కార్యక్రమ నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా నేటి నుండి ట్రాఫిక్ మళ్ళింపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్లతో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బంది నియమించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# నిమజ్జనానికి వేళాయే



మొదటి పేజీ తరువాయి..

జిల్లా వ్యాప్తంగా నిమజ్జన ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. శుక్రవారం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 20 వేల విగ్రహాలను వివిధ ప్రాంతాల్లో నిమజ్జనం చేసేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాట్లు చేసుకున్నాయి.

### 2100 మంది తో పోలీస్ బందోబస్తు...

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిమజ్జనోత్సవ, శోభయాత్ర శాంతి యుతంగా సజావుగా నిర్వహించేందుకు 2100 మంది తో పోలీస్ బందో బస్తు నిర్వహిస్తున్నట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. కమిషనరేట్ పరిధిలోని మూడు జోన్ పరిధిలోని నలుగురు డిసిపిలు, ఇద్దరు అదనపు డిసిపిలు, 15 మంది ఏసిపిలు, 53 మంది ఇన్స్ స్పెక్టర్లు , 70 మంది ఎస్ ఐ లతో పాటు హెడ్ కానిస్టేబుల్స్ , కానిస్టేబుల్స్ , హోంగారడ్స్ తో కలుపుకొని మొత్తం 2100 మంది పోలీసులు బందోబస్తు విధులు నిర్వహిస్తున్నట్లు సిపి తెలిపారు. సిటి పరిధిలో మొత్తం 1600 మంది కిపైగా పోలీసులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. శోభయాత్రతో పాటు నిమజ్జనోత్సవం సజావుగా కొనసాగేందుకు పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు , డ్రోన్ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వీటి ద్వారా కార్యక్రమ నిర్వహణ పై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గణేష్ శోభయాత్ర నిర్వహించే మార్గంలో ఎలాంటి టాఫ్రిక్ మళ్లీంపు కొనసాగించడంతో పాటు అన్ని ముఖ్యమైన జంక్షన్ల తో పాటు ముఖ్యమైన మార్గాల్లో ట్రాఫిక్ సిబ్బంది నియమించడం జరిగిందని సిపి వెల్లడించారు.

### నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సిపి, మేయర్, కలెక్టర్లు, కమిషనర్

నిమజ్జన ఏర్పాట్ల ను మేయర్ గుండు సుధారాణి, సిపి సన్ ప్రీత్ సింగ్ , ఆయా జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, స్నే హ శబరీష్ , గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్లు పరిశీలించారు. గ్రేటర్ లో 20 ప్రధాన చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం 32 క్రేన్లు ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు మధ్యాహ్నం చిన్న వడ్డపల్లి చెరువు నుండి నిమజ్జనం ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. జిడబ్ల్యూఎంసి తో పాటు రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్



విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల తో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు మేయర్ గుండు సుధారాణి తెలిపారు. ప్రతి చెరువుకు ప్రత్యేక నోడల్ అధికారులను షిఫ్టుల వారీగా నియమించినట్లు కలెక్టర్లు తెలిపారు. సిసి కెమెరాలు ఏర్పాట్లు, ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్ , వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేస్తే ఎలాంటి సమస్యలు లేకుండా సాఫీగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుం టున్నట్లు కలెక్టర్లు తెలిపారు.

### డిజే లు పూర్తి గా నిషేదం...

డిజేలు పూర్తిగా నిషేదమని ఆడియో సిస్టమ్స్ నిర్ణీత స్థాయిలో ఉపయోగించుకోవాలని సిపి తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా నడపాలని, వాహనాలను ప్రార్థన మందిరాల వద్ద నిలపరాదని , శోభయాత్ర వేళ బాణాసంచా కాల్చడం నిషేదమని, శోభయాత్ర కొనసాగే మార్గంలో విద్యుత్ తీగలను గమనిస్తూ యాత్ర కొనసాగించాలని తెలిపారు. అనుమానస్పద వ్యక్తులు , వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎటువంటి రూమార్స్(పుకార్ల) ను నమ్మరాదని , మద్యం సేవించి ఊరేగింపులో పాల్గొనడం తప్పు అని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అత్యవసర సమయంలో 100 డయల్ చేయాలని పోలీసులు సూచించారు.

# వినాయక నిమజ్జన ఏర్పాట్లు పూర్తి

కాళేశ్వరం సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖర్ ఆదేశాల మేరకు కాటారం డిఎస్పి సూర్యనారాయణ ఆధ్వర్యంలో కాళేశ్వరంలో వినాయక నిమజ్జన బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ కాళేశ్వరం గోదావరి నదిలో వినాయక నిమర్జనం నిమిత్తం జిల్లా నుండి 05 సిఐలు,పదిమంది ఎస్సైలు, 250 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొనడం జరుగుతుంది అని వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణం లో జరుపుకోవాలని, వినాయక నిమజ్జనం కొరకు కాళేశ్వరం గోదావరి నదిలో నిమర్జనం చేయుటకు వచ్చే భక్తులు పోలీస్ సూచనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని, వాహనలకు డిజె సౌండ్ బాక్స్ లాంటివి పెట్టకుండా ఉండాలని, వెహికల్స్ కండిషన్ లో ఉండేటట్లు, త్రాగి వాహనం నడపకూడదని, వాహనం డ్రైవర్ సీనియర్ డ్రైవర్ గా ఉండేటట్లు చూసుకోవాలి అని ఈ



సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహదేవ్ సిఐ వెంకటేశ్వర్లు, కాళేశ్వరం ఎస్సై జి.తమాషా రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కొత్తూరు యూత్ ఆధ్వర్యంలో
# అన్నదాన వితరణ కార్యక్రమం





కన్నాయిగూడెం, సెప్టెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య ): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం బుట్టాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో కొత్తూరు యూత్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని యువతీ, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమంను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# వెంకటాపురంలో రజక బజారులో వరసిద్ధి వినాయకుడికి
# ప్రత్యేక పూజలు మహా అన్నదానం

### భక్తులను ఆకట్టుకున్న ప్రత్యేక పూజ
### భక్తులకు మహా అన్నదానం

వెంకటాపురంనూగూరు సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ని రజక బజారులో కొలువుదీరిన వరసిద్ధి వినాయకుడికి వినూత్న రీతిలో పూజలు నిర్వహిం చారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు కొండపర్తి శివకృష్ణ ప్రభావతి దంపతుల చేతుల మీదుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది అనంతరం ప్రసాదాలను నైవేద్యం వైవి ధ్యభరితమైన ప్రసాదాలను సమర్పించడం మండపంలో మహా అన్నదాన కార్యక్రమం ఈ ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు. పూజారి శ్రీధర్ అర్చకులు ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగింది. ఈ కార్య క్రమంలో కమిటీ సభ్యులు కమిటీ మహిళలు భక్తులకు అన్ని విధాల సహకరించటం జరిగినది ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులుకూసం సాంబశివరావు సోమయ్య సద్ద నపు నరసింహా చారి కల్లూరు సురేష్ కూసం మహేష్ నాగరాజు మహేష్ కొండపర్తి గణేష్ పోలోజు రాజేంద్రప్రసాద్ చంద్రకళ పోలిన శివ రాచకొండ రాము నెహ్రూ గండేపల్లి సతీష్ గుర్రం పుల్లారావు కొండపర్తి సాయి కల్లూరి జాను కొండపర్తి శివకృష్ణ కల్లూరి భాను రాముల రాంబాబు కంటేం ముత్తయ్య కొండపర్తి లక్ష్మణ్ సాయి కల్లూరి శ్యాము కొండపర్తి సాయి కల్లూరు గణేష్ కొండపర్తి వెంకటేష్ కల్లూరు సర్వీస్ కంటెం రాజశేఖర్ కొండపర్తి రామ సాయి తదితరులు పాల్గొన్నారు.







## గీసుకొండ హైస్కూల్లో ఘనంగా గురుపూజోత్సవం

### గురువులను సన్మానించిన పెగళ్లపాటి



గీసుకొండ ఆగస్టు 04 మేజర్ న్యూస్ (సూర్య): మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ ఆర్థిక సౌజన్యంతో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కె.సుభాష్,ప్రైమరీ స్కూల్ హెడ్మిస్ట్రెస్ నమ్రత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో ఉభయపాఠశాలల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను పెగళ్లపాటి లక్ష్మీనారాయణ పూలమాలలు, శాలువాలు,మెమొంటోలతో ఘనంగా సత్కరించారు.అదేవిధంగా రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు సూర్యకళ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు.

## గీసుగొండ టూ శ్రీశైలం

### గణేష్ నిమజ్జనానికి తరలివెళ్లిన ఆర్కె టీం



గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్(సూర్య): జిల్లా నాయకులు వీరగోని రాజ్ కుమార్ నివాసంలో నెలకొల్పిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం కోసం శ్రీశైలంకు కార్యకర్తలతో కలిసి బయలుదేరారు.ఈ సందర్భంగా వీరగోని రాజ్ కుమార్ మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా తమ ఇంట్లో ఏర్పాటు చేసిన గణేషుడి నిమజ్జనం శ్రీశైలంలో చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కక్కర్ల సురేష్,గుగులోత్ రాజు,బోడిగే శోభన్ బాబు,వీరగోని మురళి,గుగులోతు తిరుపతి,సాలీ, సామి, బొమ్మగాని రాజు,దౌడు రాజు,దౌడు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

### పవనసత భక్తమండలి ఆధ్వర్యంలో

## మహా అన్నదానం



గణపురం రూరల్ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టా సీతారామచంద్రస్వామి దేవాలయం సమీపంలోని పవనసుత భక్తమండలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం కొనసాగింది. అన్నదాన కార్యక్రమంలో సూర్యదేవర కార్తీక్, ఆరెల్లి శంకర్ గౌడ్, కోల చిరంజీవి మార్క సాయి గౌడ్, విగ్రహ దాత తిప్పని అరుణ కృష్ణమూర్తి గౌడ్, దేవ హరీష్, గణేష్, కుమార్ రజినీకాంత్ ఇంజపెల్లి కిరణ్ వీణవంక రాకేష్ తదితర భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

# దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్: వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో మిషన్ భగీరథ, పంచాయతీ రాజ్, మున్సిపల్ అధికారులతో వర్షాలు, వరదల కారణంగా కలిగిన నష్టాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రహదారులు మరమ్మత్తులు చేయాలని ఆదేశించారు. దెబ్బతిన్న వనరుల పునరుద్ధరణకు విభాగాలవారీగా ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు.జిల్లాలో వర్షాలు, వరదల ప్రభావం వల్ల నష్టపరిహార పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.జిల్లా మినరల్ అభివృద్ధి నిధులు సద్వినియోగం చేయాలి జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం జిల్లా మినరల్ అభివృద్ధి నిధులు సమర్ధవంతంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.గురువారం ఐడిఓసి



కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పలు శాఖల జిల్లా స్థాయి అధికారులతో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో డిఎంఎఫ్టి మేనేజింగ్ కమిటి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత కలిగిన రంగాలకు డిఎంఎఫ్టి నిధులు సమర్ధవంతంగా వినియోగించాల్సిన అవసరం ఉందని అన్నారు.పారిశ్రామికీకరణ వల్ల ప్రభావితం అవుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలైన ఆరోగ్యం, విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్య, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాలను ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని నిధులు వినియోగించాలని తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసి, పారదర్శకతతో అమలు చేయాలని సూచించారు.ప్రతి మూడు నెలలకు ఒకసారి డి.ఎం.ఎఫ్.టి మేనేజింగ్ కమిటి సమావేశాలు నిర్వహించాలని అలాగే, ఇప్పటికే మంజూరైన పనుల పురోగతిని వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. చేపట్టిన పనులలో నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని అధికారు లను ఆదేశించారు. నిధుల వినియోగంలో పారదర్శకత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సీపీఓ బాబూరావు, మైనింగ్, సంక్షేమ, వ్యవసాయ, విద్యా, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుంది

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**నానో యూరియా అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట , సెప్టెంబర్ 04 ,మేజర్ న్యూస్ సూర్య: యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి అన్నారు. గురువారం నర్సంపేట మండలం గురజాల గ్రామంలో డ్రోన్ ద్వారా నానో యూరియా పిచికారీ చేసే ప్రదర్శన, అవగాహన కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్





సత్య శారద ముఖ్య అతిథులు గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రైతులు వివిధ పంటలకు నానో యూరియా వాడకం వల్ల పంటలకు కావలసిన నత్రజని అందడంతో పాటు రైతులకు ఖర్చు, శ్రమ తగ్గుతుందని అన్నారు. యూరియా కంటే నానో యూరియా మెరుగ్గా పనిచేస్తుందని, కాబట్టి అధికారులు కూడా రైతులకు నానో యూరియా పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. నానో యూరియాను డ్రోన్ల ద్వారా పిచికారి చేయొచ్చు తక్కువ సమయం తక్కువ నీటితో సమయం వృధా కాకుండా ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు నానో యూరియా వినియోగించడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గంలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని భద్రకాళీ దేవాలయం మాఢ వీధుల నిర్మాణం, కాకతీయ మ్యూజికల్ గార్డెన్ పునరుద్ధరణ పనులు, వేయి స్తంభాల దేవాలయం, సివిల్ సప్లై గోదాంలు, కాజీపేట ఆర్ఓబి, తదితర అభివృద్ధి అంశాలపై కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, భూమి కొలతల శాఖ ఏడి శ్రీనివాసులు, ఇతర శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా అభివృద్ధి పనుల పురోగతి, తీసుకుంటున్న చర్యలపై ఆయా శాఖల అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా భద్రకాళి మాఢ వీధుల నిర్మాణంపై కుడా పిఓ అజిత్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి దేవాలయ మాఢ వీధుల నిర్మాణంలో భాగంగా 800 మీటర్లకు గాను ఇప్పటివరకు 400 మీటర్ల వరకు పనులు పూర్తయ్యాయని మిగతా పనులను కూడా త్వరగా పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కాజీపేట ఆర్ఓబి పనులు వేగంగా జరగాలన్నారు. ఆర్ఓబి పనుల విషయంలో జాప్యం చేయకుండా త్వరగా పూర్తయ్యే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులపై కలెక్టర్, కమిషనర్, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో కుడా ఈఈ భీమ్ రావు, హౌసింగ్, రెవెన్యూ, సర్వే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ గురువులకు ఘన సన్మానం



వర్ధన్నపేట సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య: గురుపూజోత్సవం దినాన్ని పురస్కరించుకొని మండలంలో ఉత్తమ గురువులుగా 15మందిని ఎంపిక చేసి గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ గురువులను ఎంపిడివో వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి మామునూరి శ్రీధర్ చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది చాల పవిత్రమైనదని విద్యార్థులను చిన్ననాటి విద్యాబుద్ధులు నేర్పించి సమాజంలో ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారన్నారు. ఉపాధ్యాయులు చదువుతో పాటు నేటి సమాజనానికి జనరల్ నాలేడ్జ్ అందించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా దోహదపడాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఏ సమ్మిరెడ్డి, బి సాంబయ్య, బి రమేష్, వి సుజాత, ఆర్ రాజేశ్వర్రావు, ఎం శ్రీనివాస్, వి శేఖర్, వి సతీష్ కుమార్, వీరస్వామి, వి సత్యప్రకాష్, ఎస్ భాస్కర్, జి శివకుమార్, ఎం జాన్సీరాణి, టి శ్రీనివాస్, టి రజిత, భారతిలను అధికారులు, ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సన్మానించరు.

# సిటీ స్కానింగ్ మిషన్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కానింగ్ మిషన్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నర్సంపేట, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: సిటీ స్కానింగ్ సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన సిటీ స్కానింగ్ మిషన్ సేవలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద తో కలసి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం ప్రభుత్వం అందిస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, ఆర్డీవో ఉమారాణి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్లు మోహన్ దాస్, కిషన్, మార్కెట్ చైర్మన్ పాలాయి



శ్రీనివాస్, ప్రభుత్వ డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రతాపగిరి గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తా

**భూపాల్ పల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

కాటారం, సెప్టెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ప్రతాప్ గిరి గుట్టలను పర్యటకంగా అభివృద్ధి చేస్తామని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ తో కలిసి పర్యటించారు. కలెక్టర్ బృందంతో సుమారు ఆరు కిలోమీటర్లు నడిచి కొండ చివరి ప్రాంతాల వరకు వెళ్లి పరిశీలించారు. ప్రతాపగిరి కొండలను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి అవకాశాలు, సహజ సంపద సంరక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. కొండ ప్రాంతాలు పచ్చదనని పెంపొందించేందుకు అటవీశాఖ ఇతర శాఖ అధికారులతో సమన్వయంతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులు ఏర్పాటుపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. పకృతి పకృతి సంపద కాపాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి, ప్రతాపగిరి గుట్టలను జిల్లాలో ప్రముఖ పర్యటక కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తానని ఈ



సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.







# పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి

**భవిష్యత్ తరాలకు కావలసిన ఆక్సిజన్ ను అందించే బాధ్యతను మనమే తీసుకోవాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. గురువారం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం బతుకమ్మ కుంటలో చేపట్టగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదని రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందించే బాధ్యతను మనమే తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పర్యావరణహితం కోరుతూ, పచ్చదనం పెంచుతూ, పరిశుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గురుపూజోత్సవం



వర్ధన్నపేట సెప్టెంబర్4 మేజర్ న్యూస్ సూర్య : వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురవారం ఘనంగా గురుపూజోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవం తో శాలువలతో ఘనంగా సన్మానించి ఉపాధ్యాయుల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రముఖులు అన్నమానేని మోహన్రావు. బొజ్జ సురేందర్, పాఠశాల పూర్వ చైర్మన్ బాల్యా రమేష్లు పాఠశాల ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎన్ రవీందర్, బ్యాలా బేట్రిస్, రాజకుమార్, ఎండి రహిం, టి శ్రీనివాస్, జి సురేష్, పూర్వ ప్రధానోపాధ్యాయులు సాదు రమేష్లను గౌరవించి ప్రత్యేకంగా శాలువలతో సన్మానించారు ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యాక్రమాలు ప్రదర్శిం చారు. గ్రామ ప్రముఖులు విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రత్యేకంగా బముమతులు అందజేశారు. రానున్న రోజుల్లో పాఠశాల అభివృద్ధికి తమ వంతు పూర్తి సహకరం అందిస్తామని హామీ ఇచ్చారు.



# నిమజ్జనం ప్రశాంతం గా జరిగేలా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,జిల్లా కలెక్టర్ డా సత్య శారద, బల్దియా కమీషనర్ చాహాత్ బాజ్ పాయి లతో కలిసి వినాయక నిమజ్జన ఏర్పాట్లను మేయర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిమజ్జన ప్రాంతాల వద్ద పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశాల నేపద్యంలో గ్రేటర్ వరంగల్ ప్రాంతంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిడబ్ల్యు ఎంసి ఆధ్వర్యంలో సుమారు కోటి యాభై లక్షల రూపాయల వ్యయంతో గణేష్ నిమజ్జనం ప్రాంతాల వద్ద ఏర్పాట్లయిన సివిల్ పనులు, ఎలక్ట్రికల్ లైటింగ్, మత్స్య శాఖ, ఇరిగేషన్ ఆర్ అండ్ బి ద్వారా నిర్వహించే ఏర్పాట్లకు ఖర్చు చేస్తున్నట్లు మేయర్ తెలిపారు.అన్ని నిమజ్జనం ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. నగరంలోని20 ప్రధాన చెరువుల్లో నిమజ్జనం వేడుకల కోసం 32 క్రేన్ల ను ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా మంత్రి సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేశారని, నగరమంతా శోభాయ మానంగా నిమజ్జనం వేడుకలకు ముస్తాబు కావడం జరిగిందని తెలిపారు. సుమారుగా 6 వేలకు పైగా విగ్రహాలు నిమజ్జనం జరిగే అవకాశం ఉందని తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం చిన్న వడ్డపల్లి చెరువు వద్ద నుండి నిమజ్జనం ప్రక్రియ ప్రారంభించడం జరుగుతుందన్నారు. గతంలో మాదిరిగా ఈసారి కూడా అన్ని డివిజన్ల కార్పొరేటర్ల, అధికారుల సహకారంతో నిమజ్జన ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహిస్తామని మేయర్ తెలిపారు. ఆయా ప్రాంతాల్లో గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా నోడల్ ఆఫీసర్లను, సూపర్వైజింగ్ అధికారులను నియమించడం జరిగిందని, బల్దియా ఆధ్వర్యంలో అన్ని చెరువులలో ఇప్పటికే పూడికతీత తీశామన్నారు.తగినంత లైటింగ్, జనరేటర్ల ఏర్పాటు, ఇంధనం, ఏర్పాట్లు చేయడంతో పాటు ఎప్పటికపుడు పారిశుధ్యం జరిగేలా ప్రత్యేక దృష్టి కేంద్రీకరించడం జరిగిందన్నారు.జిల్లా మంత్రి కొండ సురేఖ





సహకారం తో జి డబ్ల్యూ ఎం సి తోపాటు రెవిన్యూ ఇరిగేషన్ పోలీస్ విభాగాలను సమన్వయం చేస్తూ హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లతో పాటు బల్దియా కమిషనర్ లు నిమజ్జనం కోసం విస్తృత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మూడు జిల్లాలలో ఏడు వేలకు పైగా పెద్ద, చిన్న విగ్రహాలు కలిపి మొత్తంగా 15 వేల విగ్రహాలు నిమజ్జనం జరగనున్నాయని, సుమారు 2000 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు విధులు నిర్వహిస్తారని, పోలీస్ కమిషనరేట్ పరిధిలో 15 చెరువులలో నిమజ్జనం జరుగుతుందని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తుగా ట్రాఫిక్ మళ్లింపునకు సంబంధించి పత్రికా ప్రకటన విడుదల చేయడం జరిగిందని అన్నారు. నేటి నుండి (శుక్రవారం) ట్రాఫిక్ ఆంక్షలు అమలులో ఉంటాయని ఆయన తెలిపారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున భక్తుల సౌకర్యార్థం ఏడు క్రేన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నర్సంపేట లోని గురజాల చెరువు, పర్వతగిరి చెరువు వద్ద ఎక్కువ విగ్రహాలు నిమజ్జనానికి వచ్చే నేపథ్యంలో షిఫ్టులవారీగా సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. భక్తుల సహాయం కొరకు ప్రతి షిఫ్టులో 30 మంది ఉండేలా నియమించామని, జిల్లావ్యాప్తంగా 71 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రతి చెరువుకు ప్రత్యేక, నోడల్ అధికారులను షిఫ్టులవారీగా నియమించామని, జి డబ్ల్యూ ఎం సి ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ఏర్పాట్లు,, ఆర్ అండ్ బి ద్వారా బారికేడింగ్, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా వైద్య శిబిరాలు, ఏర్పాట్లు చేస్తూ ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా ప్రశాంతంగా వినాయక నిమజ్జనం జరిగేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. అనంతరం. కలెక్టర్ మేయర్, కమిషనర్ లు ఉర్సు చెరువు, కట్టమల్లన్న చెరువులను వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమం లో ఏసీపీ శుభం, కార్పొరేటర్ బస్వరాజు కుమార స్వామి, కావేటి కవిత,మరుపల్ల రవి, సి ఏం హెచ్ ఓ డా రాజారెడ్డి, సిపి రవీందర్, డిసి సమ్మయ్య, ఈ ఈ సంతోష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.



## కేయంటిపి ని సందర్శించిన సాన్ ఫ్రానిస్కో ,బ్రూనై,ఐఎఫ్ఎస్ బృందం

### వస్త్ర పరిశ్రమలో జరుగుతున్న ఉత్పత్తి పరిశీలన

### రానున్న రోజుల్లో కేయంటిపి కి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు



గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని శాయంపేట హవెలి గ్రామంలో కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ (కే యం టి పి)ను గురువారం సాన్ ఫ్రానిస్కో ,బ్రూనై దౌత్య కార్యాలయ బృందం శ్రీకర్ కె రెడ్డి ఐఎఫ్ఎస్(ఇండియన్ ఫారెన్ సర్వీసెస్), రాములు అబ్బగాని ఐఎఫ్ఎస్(ఇండియన్ ఫారెన్ సర్వీసెస్)లతో పాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి సందర్శించారు.వస్త్ర పరిశ్రమలోని గణేశా,యంగ్ వన్, ఈకోటెక్ పరిశ్రమలను సందర్శించి అందులోని ఉత్పత్తులను వారు పరిశీలించారు.కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ లో ఉన్న పరిశ్రమలు,ఉత్పత్తి చేసే ప్రొడక్ట్ విధానాన్ని వాటి నిర్వహణపై తదితర అంశాలపై అధికారులు ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ప్రపంచ దేశాలు వరంగల్ వైపు చూసేలా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహంతో ఎగుమతులు చేసే దిశగా టెక్స్ టైల్ పార్క్ లో ఉత్పత్తులు నిర్వహించనున్నట్లు తెలిపారు.వరంగల్ లో తయారు అవుతున్న ముడి సరకులు భవిష్యత్తు లో ప్రపంచ వ్యాప్తంగా వస్త్ర పరిశ్రమను ప్రపంచ స్థాయిలో ఎగుమతులు చేసే దిశగా ఈ బృందం పరిశీలించారు.ఈ కార్యక్రమాల్లో టీజీఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి నాయక్, తహసిల్దార్ రియాజుద్దీన్,రాజకుమార్, కంపెనీల ప్రతినిధులు ,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల జన్మదినం సందర్భంగా రక్త దాన శిబిరం

### ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇనగాల అవంతి రెడ్డి

పరకాల, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్, ఈనెల 6వ తేది శనివారం వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యం లో గూడెప్పాడ్ లోని ఎన్ఎస్ ఆర్ హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇనగాల అవంతి రెడ్డి , డాక్టర్ వివేకానంద రెడ్డి లు తెలిపారు. ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇనగా యువసేన, రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ సహకారం తో రక్తదాన శిబిరం ఏర్పాట్లు చేసినట్ల వారు తెలిపారు.




# గణనాధుని సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూరు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు మండలం వెలికట్టే గ్రామంలో గణనాధుని అన్నదాన కార్యక్రమం లో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం గణనాదుడిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు.తరువాత భోజ్య తండా గ్రామానికి వెళ్లిన ఆమె, అక్కడి గ్రామస్థుల ఆహ్వానం మేరకు వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని స్వయంగా ప్రారంభించారు. భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.





గురువారం ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ మన హిందూ సాంకృతి సాంప్రదాయాలకు ప్రతీక అన్నారు. ఇలాంటి పండుగలు సామాజిక సేవకు నాంది కావాలన్నారు. పూర్వీకులు చెప్పినట్టు మానవసేవే మాధవసేవ అని గుర్తు అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజలతో పాటు, వారి అండగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎవరికి ఏ కష్టం వచ్చినా అనునిత్యం అందుబాటులో ఉంటూ కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 4,మెజర్ న్యూస్ (సూర్య): గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ నిర్వహించారు.గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్, మధు సూదన రాజు,కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్ లతో కలిసి జిల్లాకు కేటాయించిన గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాలోని 180 క్లస్టర్లకు గాను జిల్లాకు 163 మంది గ్రామ పరిపాలన అధికారులను కేటాయించడం జరిగిందని, అందులో స్థానిక అభ్యర్థులు 151 కాగా ఇతర జిల్లా నుండి 12 మందినీ కేటాయించారని, వారికి పూర్తి అవగాహన కల్పించి ప్రభుత్వ సూచనలు,నిబంధనల మేరకు





ప్రధాన సమావేశ మందిరంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సర్టిఫికెట్లు పరిశీలించి, వారి నుండి ఆప్షన్స్ ఫారాలను స్వీకరించడం జరిగిందన్నారు. వీరికి సెప్టెంబర్ 5, శుక్రవారం ముఖ్యమంత్రి చేతుల ద్వారా ఉత్తర్వుల ఆర్డరు అందజేయడం జరుగుతుందని, అందుకుగాను జిల్లా అభ్యర్థుల కోసం ఉదయం 6 గంటలకు కలెక్టర్ కార్యాలయ నుండి మూడు ప్రత్యేక బస్సుల ద్వారా అభ్యర్థులను తరలించడం జరుగుతుందని, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అనిల్ కుమార్ తెలిపారు,ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పర్యవేక్షకులు మదన్ గోపాల్, రాఘవ రెడ్డి, సిబ్బంది సునీల్ కుమార్, ఖయ్యూం, గ్రామ పరిపాలన అధికారుల అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల యాప్ తో బిల్లుల చెల్లింపు వేగవంతం

### లబ్ధి దారునికి మేలు జరగడం కోసం ప్రభుత్వ నిర్ణయం

### ఎంపిడిఓ- పాక శ్రీనివాస్ లు

గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్దిదారులు నిర్మాణం చేపట్టి బిల్లుల కోసం ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో పంచాయితి కార్యదర్శులు ఫోటో అన్ లైన్ లో అప్లోడ్ చేసే వరకు వేచి వుండాల్సిన అవసరం లేకుండా,పంచాయితి కార్యదర్శులతో పాటు లబ్దిదారులు యాప్ లో ఫోటో అప్లోడ్ చేసుకునే వేసులు బాటును ప్రభుత్వం కల్పించిందని గీసుకొండ ఎంపిడిఓ పాక శ్రీనివాస్ లు తెలిపారు.స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డెరైక్టర్ గౌతమ్ హౌసింగ్ అధికారులు,పిడిలు,మున్సిపల్ కమిషనర్లు,ఎంపిడిఓలతో గురువారం హైదారాబాద్ నుండి జూమ్ మీటింగ్ నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో వస్తున్న సమస్యల పై అధికారులతో సమీక్షించారు.బిల్లుల చెల్లింపులు వేగవంతం చేయటానికే లబ్ది దారులకు యాప్ ను అందుబాటులోనికి తీసుకురావడం జరిగిందన్నారు.లబ్ది దారుడు ఫోటో తో కూడిన వివరాలు నమోదు చేయగానే హౌసింగ్ ఏఈ లాగిన్ లోకి వెళుతుందని రెండు రోజుల్లో ఏఈ క్షేత్ర స్థాయిలో పరిశీలించి బిల్ మంజూరుకు సిఫారసు చేయగానే వారం రోజుల్లో డబ్బులు అకౌంట్ లో జమ అవుతాయని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లు యాప్ లో సమస్యలు ఉంటే టోల్



ఫ్రి నంబర్ 18005995991 ను కాల్ చేయాలన్నారు.కాగ మండలములో 21గ్రామాలకు గాను 299 ఇండ్లు మంజూరు చేయగా,మొదటి బిల్ లక్ష చొప్పున 125 మందికి,రెండవ బిల్ 12 మందికి వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని ఎంపిడిఓ తెలిపారు.ట్రాన్స్ పోర్ట్ ఖర్చులతో అందించే ఉచిత ఇసుకకు పంచాయితి కార్యదర్శి వద్ద ధరకాస్తు అందివ్వాలని ఎంపిడిఓ తెలిపారు.జూమ్ మీటింగ్ లో ఏఈ వినోద్ పాల్గొన్నారు.

# విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి

### సింగరేణి జీఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి

### సింగరేణి పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

భూపాలపల్లి,కోల్ బెల్ట్ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులను ఉత్తమ భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని వారి ప్రతిభను వెలికి తీసి ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని భూపాలపల్లి ఏరియా సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జీఎం ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించిన పాఠాలను జీఎం కూర్చొని విన్నారు.





అనంతరం జీఎం మాట్లాడుతూ మధురమైన విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయులు ప్రేరణ, మార్గదర్శకత్వమే మన ఉత్తమ భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అన్నారు. విద్యార్థులు తమ తరగతి ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం ఉద్యోగ విరమణ పొందనున్న ప్రిన్సిపాల్ సీహెచ్ జాన్సీ రాణి, ఉపాధ్యాయులు అన్నమ్మ, స్వామి, కొమురయ్య, ఫణి కుమారి, ఇతర ఉపాధ్యాయులను జీఎం శాలువాలతో సత్కరించి, మెమొంటోలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం ఎస్ కవీంద్ర, పాఠశాల కరెస్పాండంట్ కె మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ జాన్సీ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



### నగరంపల్లి విఘ్నేశ్వర మిత్రమండలి ఆధ్వర్యంలో

## కుంకుమార్చన మహా అన్నదానం



గణపురం రూరల్ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నగరంపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద కుంకుమార్చన , అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం తొమ్మిదవ రోజు నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రెడ్డి కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మిత్ర మండలి ఆధ్వర్యంలో గణనాథుని మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న దానం కార్యక్రమాన్ని నగరంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మాదాడి సత్యలక్ష్మి నారాయణరెడ్డి బళ్ళు అనిత విజయ్ కుమార్ దంపతులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో విగ్నేశ్వర మిత్రమండలి సభ్యులు మాదాడి నరసింహారెడ్డి, ముప్పిడి రవీందర్ రెడ్డి, భూక్యా రాజ్ కుమార్,శ్రీ పల్లి రాకేష్ చారి, బల్లు సాయి భరద్వాజ్,పెద్ది సాయి చరణ్, పంజా సుమంత్ , అంబుల సిద్దు, భారీ ఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## 5-స్టార్ రేటింగ్ అవార్డును

## గెలుచుకున్న తాడిచెర్ల ఓసిపి




మల్హార్, సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలం కేంద్రమైన తాడిచెర్ల టిజి జెన్కో ఓసిపి బ్లాక్ 01 ఓపెన్ కాస్ట్ గని 2023-2024 సంవత్సరానికి స్టార్ రేటింగ్ అవార్డు వేడుక సందర్భంగా భారతదేశంలోని బొగ్గు గనుల వార్షిక రేటింగ్లో 5-స్టార్ రేటింగ్ను పొందింది. బొగ్గు తవ్వకంలో దాని ఆదర్శప్రాయమైన పనితీరు, అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి ఉండటంతో ఓపెన్ కాస్ట్ గనుల విభాగంలో 5-స్టార్ అచీవర్స్ బహుమతిని పొందింది.ఈ స్టార్ రేటింగ్ అవార్డు వేడుకను భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున ముంబైలోని ట్రైడెంట్ హోటల్లో నిర్వహించింది. ఈ అవార్డును కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే ప్రదానం చేశారు.ఈ అవార్డును టిజిజెన్కో తరపున బి. నాగ్య డైరెక్టర్ (బొగ్గు లాజిస్టిక్స్), సి. జీవ కుమార్, చీఫ్ ఇంజనీర్ (బొగ్గు, వాణిజ్య) మరియు పి. మోహన్ రావు,జనరల్ మేనేజర్ (గనులు) సగర్వంగా అందుకున్నారు.

# గణపతి నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా ఏర్పాట్లు

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**గణపతులను నిమజ్జనం చేసే హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, కాజీపేట పరిధిలోని బంధం చెరువు ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



హనుమకొండ సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: గణపతి నిమజ్జనోత్సవానికి ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని వివిధ శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. గురువారం హనుమకొండలోని సిద్దేశ్వర గుండం, కాజీపేట పరిధిలోని బంధం చెరువు నిమజ్జన ప్రాంతాలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. నిమజ్జన ప్రదేశాలలో చేస్తున్న ఏర్పాట్లను గురించి జిడబ్ల్యూఎంసి కమిషనర్, అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ శుక్రవారం జరగనున్న గణేష్ నిమజ్జనోత్సవాలకు అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసి నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. హనుమకొండ జిల్లా పరిధిలో మొత్తం 11 ప్రదేశాలలో నిమజ్జనోత్సవాలు జరగనున్నాయని పేర్కొన్నారు. ఇందులో హనుమకొండ లోని సిద్దేశ్వర గుండం, కాజీపేట బంధం చెరువు, చల్ల చెరువు, హసన్ పర్తి పెద్ద చెరువు, భీమారం చెరువు, గుండ్ల సింగారం చెరువు, పరకాల పరిధిలోని పలు చెరువులలో గణపతి నిమజ్జనోత్సవం జరగనున్నందున ఉత్సవాల పర్యవేక్షణకు నోడల్ అధికారులను, వివిధ శాఖల సిబ్బందిని నియమించినట్లు పేర్కొన్నారు. గణపతి నిమజ్జనోత్సవ ప్రదేశాలలో క్రేన్లు, నీటి తెప్పలను సిద్ధం చేసినట్లు తెలిపారు. వివిధ శాఖల



సమన్వయంతో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. నగర పరిధిలో జిడబ్ల్యుఎంసి ఆధ్వర్యంలో ఏర్పాట్లను సిద్ధం చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో టీజీ ఎన్పీడీసీఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, కాజీపేట తహసిల్దార్ భావు సింగ్, హనుమకొండ నాయబ్ తహసిల్దార్ రంజిత్ కుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.





# బతుకమ్మ కుంట ను అందంగా తీర్చిదిద్దాలి

**పనులను వేగవంతంగా చేపట్టాలి**

**అందమైన మొక్కలు నాటాలి**

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య: బతుకమ్మ కుంట ను అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సంబంధిత అధికారులతో బతుకమ్మ కుంట పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా బతుకమ్మ కుంట లో అందమైన రంగుల తో ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్ లను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులు త్వరితగతన పూర్తి చేయాలన్నారు. వాచ్ టవర్స్, ఐ లవ్ జనగామ బ్యూటీఫికేషన్ పనులను పరిశీలిస్తూ చూపరులకు ఆకర్షణీయంగా కనిపించాలని తెలిపారు. చిల్డ్రన్ పార్క్ ను సందర్శిస్తూ పనులను వేగవంతంగా చేపట్టాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.లైటింగ్ పనులను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే



రీతిలో పనులన్నీ చేపట్టి అందుబాటులోకి తేవాలన్నారు. పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కల పై సంబంధిత ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడుతూ ఎర్ర మట్టి పోయించాలని అనంతరం మొక్కలు నాటింప చేయాలన్నారు. నీటి శుభ్రతను పరిశీలిస్తూ తీసుకోవలసిన చర్యలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.







## ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఐకమత్యం, సేవాభావం పెంపొందుతుంది: కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కార్యక్రమాలు సిబ్బందిలో ఐకమత్యం, సేవాభావం పెంపొందించడానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన గణేష్ మహా అన్నదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి, వారితో కలసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా ఐడిఓసి కార్యాలయంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి, 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారు లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించని అసమర్థ

# కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగాలి




### రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం

### కెసిఆర్ పై సిబిఐ విచారణ రద్దు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి

టేకుమట్ల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: రైతులకు ఈ వర్షాకాల పంటకు యూరియా అందించని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని, యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై కుట్రపూరితంగా నమోదు చేసిన సిబిఐ విచారణను వెంటనే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం టేకుమట్ల మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం, నిరసన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, రైతు సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం అని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి





ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు యూరియా అందించడంలో సఫలీకృతం కాలేదని, ఈ వర్షాకాలం సీజన్లో రైతులకు సరిపడా యూరియా లేకపోవడంతో ప్రత్తి, వరి కులాలు వేసిన రైతాంగం తీవ్ర ఆందోళన గురవుతున్నారని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా దిగుమతి చేసి అందుబాటులో ఉంచాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పై నిరాధారమైన ఆరోపణలతో సిబిఐ విచారణ చేపట్టాలని ఆదేశించడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కుట్రపూరితమైన ఆలోచన ధోరణికి నిదర్శనమని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరు తిరుపతి, మాజీ వైస్ ఎంపీపీ పోతన వేణి ఐలయ్య, టేకుమట్ల మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, సోమనపల్లి మాజీ సర్పంచ్ ఉద్దమారి మహేష్ యాదవ్, కుందనపల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఎండి అక్రమ్, వెంకట్రావుపల్లి (బి) మాజీ సర్పంచ్ నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, ఏంపేడు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య, బిఆర్ఎస్ పార్టీ టేకుమట్ల టౌన్ అధ్యక్షులు, మాజీ ఉపసర్పంచి నిమ్మల స్వామి, టిఆర్ఎస్ నాయకులు దొడ్ల కోటి, నాన వేన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ఆ గ్రామంలో తాగునీటి సమస్య తీర్చిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్

కాటారం, సెప్టెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం గ్రామపంచాయతీ పరిధిలోని అక్కపాక వాడలో దుంపల పద్మ ఇంటి ముందు బోరు మోటర్, స్టార్టర్ చెడిపోవడంతో మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ తన సొంత ఖర్చులతో కాలనీవాసులకు తాగునీటి సమస్యను తీర్చారు. నీటి సమస్యను తీర్చిన మాజీ ఎంపిటిసి తోట జనార్ధన్ ను కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



### మంత్రి సీతక్క చొరవతో ఊరట్టం నుండి

## ఐలపూర్ రోడ్డు కు అటవీ అనుమతులు

### సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చెర్ప రవీందర్



తాడ్వాయి సెప్టెంబర్ 04మేజర్ న్యూస్ సూర్య : ఇటీవల అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర వైల్ లైఫ్ బోర్డు మీటింగ్ లో ఊరట్టం నుండి ఐలపూర్ రోడ్డు కు స్థానిక మంత్రి సీతక్క చొరవ తో అటవీ అనుమతి లభించిదని సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరట్టం,కొండయి, మల్యాల,ఎలిశెట్ పల్లి,ఐలపూర్ ప్రజలకు రోడ్డు రవాణా కష్టంలు తీరనున్నాయని అంతే కాకుండా మేడారం జాతరకు ప్రైవేట్ వాహనాల లో వచ్చే భక్తులు ఆంధ్రప్రదేశ్ ,ఒరిస్సా, చతిస్గడ్, రాష్ట్రముల నుండి భద్రాద్రి జిల్లా ద్వారా ఏటూరునాగారం, చిన్నబోయిన పల్లి, కొండయి ద్వారా లక్షలాది మంది వచ్చే భక్తులకు ఉపయోకరంగా ఉంటది ఊరట్టం నుండి కొండయి 9 కిలోమీటర్లు కొండయి నుండి ఐలపూర్ కు 13 కిలోమీటర్లు రోడ్డు పనులు ఇక వేగం గా జరిగే అవకాశం ఉంది. రాష్ట్ర మంత్రి సీతక్క కు ఈ ప్రాంత ప్రజలు రుణపడి ఉంటారని ఆమెకు ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### శివరాం సాగర్ చెరువు

### తూము బుంగ ను పూడ్చిన అధికారులు



తాడ్వాయి సెప్టెంబర్ 04మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని మేడారం శివరాం సాగర్ చెరువుకు ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తూము దగ్గర బుంగ పాడడంతో రైతులు సంబంధిత శాఖ అధికారులకు తెలుపడంతో వెంటనే ఐబీడీఈ సదయ్య ఆదేశానుసారం గురువారం ఆ శాఖకు చెందిన అధికారులు చెరువు వద్ద రైతులు అధికారులు కలిసి నీరు బయటకు వెళ్లకుండా జెసిబి సహాయంతో పనులు చేపట్టి బుంగను పూడ్చారు. దీని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించమని త్వరలోనే నిధులు మంజూరు అయిన వెంటనే పనులు ప్రారంభిస్తామని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ఐబీఏఈ రాజా , రైతులు తదితరులు పాల్గొన్నారు.

### నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు



కాటారం, సెప్టెంబర్ 04, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చిధినేపల్లీ గ్రామపంచాయతీ పరిధిలో దంతాలపల్లి నేతకాని కాలనీలో గత కొద్దిరోజులుగా విద్యుత్ సమస్య ఉండడంతో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు నేతకాని విద్యార్థి సంఘం హైదరాబాద్ ఇంచార్జ్ బీరెల్లి రజినీకుమార్ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లి విద్యుత్ ఏఈ తో మాట్లాడి నేతకాని కాలనీలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకి, రజిని కుమార్ కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కాంత్, లైన్ మెన్ వడ్డేపల్లి చంద్రమౌళి ,నేతకాని కాలనీ యువకులు కాయిరీ రాజశేఖర్, శ్రీకాంత్ ,రవిశంకర్, రజినీకాంత్, కరుణాకర్ ,సోషల్ మీడియా ఇన్చార్జ్ తోటపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

### జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె

### భూపాలపల్లి పోలీస్ స్టేషన్లో వినాయక మంటపంలో పూజలు

భూపాలపల్లి, సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్:గణపతి ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరె అన్నారు.గురువారంజయశంకర్ భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో వినాయక చవితి సందర్బంగా గణేశుడికి పూజా కార్యక్రమం నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు





నాటారు. ఈ కార్యక్రమంలో, భూపాలపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది, కుటుంబ సభ్యులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ప్రారంభమవుతున్న సందర్భంగా అందరూ సమష్టిగా శుభాకాంక్షలు తెలియజేసి, జిల్లాలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు పోలీసు సిబ్బందికి ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించడంతో పాటు సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. కార్యక్రమంలో డిఎస్పి అవిరినేని సంపత్ రావు, సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ,ఎస్ఐ మచ్చ సాంబమూర్తి, ఎస్ఐ లు రమేష్, రవళి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా గణపతి మండపం వద్ద

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం

### ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ రాధాకష్ణ



స్టేషన్ ఘనపూర్, సెప్టెంబర్ 04,మేజర్ న్యూస్(సూర్య): గణేష్ మహారాజ్ నవరాత్రి ఉత్సవాల్లో బాగంగాస్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని చారి హాస్పిటల్ వెనుకాల విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వర మండపం వద్ద గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రాధాకష్ణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల విఘ్నాలు తొలగించే వినాయకుని భక్తి శ్రద్ధలతో పూజించాలని తెలిపారు.అలాగేగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్,సందీప్, అకౌంటెంట్ నితిన్, కమిటీ సభ్యులు మణిదీప్, ధీరజ్, రోహిత్,కార్తీక్, శ్రీశాంత్, ప్రణయ్, సందీప్, అక్షర్ శర్మ, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఎంజీఎం పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గణపురం రూరల్ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకుని శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. 10తరగతి విద్యార్థిని, విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం ఏర్పాటు చేసి ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు గౌరవ వందనంతో , భక్తిశ్రద్ధలతో పాఠశాల యాజమాన్యాన్ని, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువా లతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్





మాట్లాడుతూ .. నేటి సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమని నవ సమాజ నిర్మాణానికి, క్రియాశీల భూమికకు ఉపాధ్యాయులు గురుతర బాధ్యత కలిగి ఉన్నారని ఎంతోమంది మహనీయుల జీవిత సత్యాలు బోధించి ఉన్నత విలువలను అనుసరించి వారి ఆశయాల సాధనకు తోడ్పాటు అందించాలని గురువు లేని విద్య కూసువిద్య అని తెలియజేసి గురువుల ప్రాముఖ్యతను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి ,గ్యాదంగి రమాదేవి ,సిలువేరు శ్రీనివాస్ ,ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మల్హార్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



మల్హార్, సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో గురువారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దతూండ్ల జడ్పీ హెచ్ ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను పూల మాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి హెడ్ మాస్టర్ మానస , యాకూబ్ పాషా, ఐత మహేందర్, సుజాత , గోపికృష్ణ , చంద్రప్రకాష్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారూ భారత దేశంలో చేసిన విశిష్ట సేవలను గురించి విద్యార్థులకు వివరించి, వారి అడుగుజాడలలో నడవాలని ఉపదేశించారు.

## మత్తు పదార్థాలు అమ్మితే కఠిన చర్యలు

### టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో పలు దుకాణాలను

### ఆకస్మిక తనిఖీ చేసిన ఈస్ట్ జోన్ డీసీపీ

గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ ఆవరణలో ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మి, సేవించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ హెచ్చరించారు.గురువారం డీసీపీ ఈస్ట్ జోన్ అంకిత్ కుమార్ కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్ లో అక్రమంగా వెలిసిన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ ఆవరణలో ఎవరు బెల్ట్ షాప్ నడపవద్దని,గుడుంబా అమ్మకూడదన్నారు.మాదక ద్రవ్యాలు అమ్మిన, వినియోగించిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ తనిఖీల్లో మామూనూర్ ఏసీపీ వెంకటేష్,గీసుగొండ సీఐ మహేందర్,సంగేమ్ ఎస్ఐ నరేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కొరత- రైతుల ఇబ్బందులు

### బి.ఆర్.ఎస్ మండలయూత్ అధ్యక్షులు మొర్రి రాజుయాదవ్

జేడీ మల్లంపల్లి, సెప్టెంబర్ 04( మేజర్ న్యూస్ సూర్య )రైతులకు యూరియా అందక ఎంతగానో ఇబ్బంది పడడం జరుగుతుంది. ఒకపక్క వర్షాలు మరోపక్క రైతులకు ఎరువుల కష్టాలు వరి పొలాలు ఒకపక్క పొట్టకు వచ్చి ఉన్నాయి ఈ దశలో ఎరువులు అందీయకపోవడం వల్ల దిగుబడిలో అధిక నష్టం వచ్చే ప్రమాదం ఉంది కానీ ఈ ప్రభుత్వం రైతుల పట్ల అలసత్వం వహిస్తుంది అని బి.ఆర్.ఎస్ మండలయూత్ అధ్యక్షులు మొర్రి రాజుయాదవ్. అన్నారు ఏ ఊరు చూసినా ఏ పల్లె చూసినా రైతులు ఎరువుల కోసమే పడిగాపులు కాయల్సిన పరిస్థితి వచ్చింది రాష్ట్రంలో రైతులు తమ పిల్లాజల్లలతో సహా వచ్చి లైన్లలో నిల్చునేలా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా రైతులను ఇట్లా కష్టాల పాలు చేయడంజరుగుతుంది అన్నారు. రాష్ట్రంలో ఏ రైతును కదిలియబోయిన ఎరువుల గురించి దుఃఖమే మిగిలింది ఒక యూరియా బస్తా దొరుకుతే బంగారంతో బరాబర్ అనిపిస్తుంది. అని రైతులు అంటున్నారంటే రాష్ట్రంలో ఎరువుల కొరతా ఎంతగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. దీనికి ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడమే కారణమని అన్నారు.లైన్లలో కూసున్న రైతులు కుప్పకూలుతున్నారు. రైతుకు ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తూ అదేవిధంగా ఎరువులను అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది లేని ఎడల ఈ రైతులే సరైన గుణపాఠం చెప్తారని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీదరసంతోష్ జిల్లా యూత్అధికార ప్రతినిధి రేణిగుంట్ల సురేష్ జిల్లా యూత్ వింగ్ నాయకులు ఎండి చోటుమహమ్మద్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహా జాతరకు వచ్చే భక్తులకు సేవలు అందిస్తాం

### వనవాసి కళ్యాణ పరిషత్ జిల్లా కార్యదర్శి

### డాక్టర్ మైపతి సంతోష్ కుమార్



తాడ్వాయి సెప్టెంబర్ 04మేజర్ న్యూస్ సూర్య : వచ్చే యేడాది జనవరి 28 నుంచి జరిగే మహా జాతర కు వనవాసి ఆధ్వర్యంలో భక్తులకు సేవలు అందిస్తామని వనవాసి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మైపతి సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మేడారంలో సమ్మక్క సారలమ్మ జాతర 2026 నిర్వహణ పై సమీక్షా సమావేశం ఏర్పాటుచేశారు.ఈసమావేశానికి వనవాసి కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ2026 జనవరి లో జరగబోయే జాతర కు వనవాసి కళ్యాణ పరిషత్ సేవలు అందుబాటులో ఉంటాయని జాతరకు వచ్చే భక్తుల కోసం వైద్య నిపుణులుతో మెడికల్ సేవలు,అంబులెన్స్ కూడ ఉంటుందనిగిరిజన సంస్క ృతి సంప్రదాయాలు పరిరక్షణ కోసం పూజారులు,మేడారం ప్రజలు అందరం కలిసిసేవలందిస్తామన్నారు. అనంతరం సమ్మక్క ప్రధాన పూజారి సిద్ధబోయిన సురేందర్ మాట్లాడుతూ మేడారం గ్రామం లో జాతర సమయం లో జరిగే ప్రతి అబివృద్ధి పనులను పీసా చట్టం ప్రకారం గ్రామ సభా తీర్మానం ప్రకారం చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో విఘ్నేష్, సుబ్బారెడ్డి, శ్రీకాంత్, నరేష్, తాళ్లపల్లి లక్ష్మణ్, చంగ సుభాష్, నాయకులు పోరిక వెంకట్ రావు తదితరులు పాల్గొన్నారు.

# శ్వేతార్క దేవాలయంలో వామన జయంతి

### నేడు గణపతి స్వామి వారి మహా కళ్యాణం



వరంగల్ లీగల్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య) : కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో గణపతి నవరాత్రి ఉత్సవ కళ్యాణోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం వామన జయంతిని బ్రహ్మశ్రీ గజవాడ అనంత ఆచార్యులు, జోషి మల్లికార్జున శర్మ, అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా,వైభవంగా నిర్వహిం చారు. తొలుత స్వామి వారి పూజా నిర్వహణ అనంతరం మహా మంగళహారతి, కథ శ్రవణం గావించారు. తీర్థ ప్రసాద వితరణ అనంతరం అన్నపూర్ణ భవన్లో భక్తులకు కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ శ్వేతార్క గణపతి మహా కల్యాణాన్ని,పెద్ద కళ్యాణాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు దేవాలయ వ్యవస్థాపక చైర్మన్అయినవోలు వెంకటేశ్వర శర్మ గురువారం తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ ,సునీత, మల్లికా, మనిషా, ఉమాదేవి, రజిత, పద్మ, మహేష్ రెడ్డి ,అమర్నాథ్, భాస్కరరావు ,బిట్ల వెంకటేశ్వర్లు, చందు తదితరులు పాల్గొన్నారు.





## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య):భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరిం చుకొని గురువారం గీసుగొండ మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్వేపల్లి రాధా కృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు.అనంతరం గీసుగొండ ఎంఈఓ యాప సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించినట్లు తెలిపారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ఎచ్ ఎం సుభాష్,జోష్ణ ప్రభ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏకవీర ఆలయాన్ని సందర్శించిన జిడబ్ల్యుఎంసి కమిషనర్

### ఆలయంలో చేపట్టే అబివృద్ధి పనులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా

### కమిషనర్ - చాహత్ బాజ్పాయ్



గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని మొగిలిచర్లలో కాకతీయుల కాలంలో నిర్మించిన 'ఏకవీర' ఆలయాన్ని జి డబ్ల్యుఎంసి కమిషనర్ చాహత్ బాజ్పాయ్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె ఆలయ పరిసరాలు పరిశిలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ఆలయంలో చేపట్టే అబివృద్ధి పనులపై నివేదిక రూపొందించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు.కాగా గతంలో జిల్లా కలెక్టర్ సత్య శారద,కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి ఏకవీరాలయాన్ని సందర్శిం చారని, అన్ని విధాలుగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారని,9నెలలు కావస్తున్న ఇప్పటివరకు ఎలాంటి పనులు చేపట్టలేదని గ్రామస్థులు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.అలాగే గ్రామంలోపలు చోట్ల పడి ఉన్న ఆలయానికి సంబంధించిన సుమారు 50 విగ్రహాలు అన్ని ఏకవీర ఆలయం వద్దకు తీసుకురావాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఇదే విషయమై కమిషనర్ స్పందిస్తూ ఆలయంలో చేపట్టే అబివృద్ధి పనులపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని,పనులు చేపడతామని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పోతురాజు చేరాలు, గ్రామ పార్టీ అధ్యక్షులు బెజ్జల కుమారస్వామి, ఉపాధ్యక్షులు పత్తిపాక తిరుపతి,కాంగ్రెస్ 15వడివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్,యూత్ నాయకులు రంజిత్,కొత్తపల్లి సిద్దు,రాజేష్,కుమార్ స్వామి,కాటుకంసురేందర్, క్రాంతి, కోదండపాణి, రాజేష్,బెజ్జల సంతోష్, తిరుమల చారి,ఆడెపు రమేష్,బిల్లా రవి,అధికారులు,స్థానికులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

ట్రాఫిక్ నియమాలు పాటించాలి

శోభాయాత్రలో డీజేలు నిషేధం

ఈస్ట్ జోన్ డీసీపీ - అంకిత్ కుమార్

కట్టమల్లన్న చెరువు వద్ద గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

పరిశీలించిన ఈస్ట్ జోన్ డిసిపి




గీసుగొండ సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య) గణేష్ నిమజ్జనానికి అందరూ సహకరించి విజయవంతం చేయాలని ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ అన్నారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా గురువారం ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కట్ట మల్లన్న చెరువును సందర్శించి,అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తి ఏర్పాట్లు పకడ్బందీగా బందోబస్త్ ఏర్పాటు చెయ్యాలని సూచించారు.నిమజ్జనం ప్రశాంతంగా జరగేలా సహకరించాలని, ట్రాఫిక్ నియమాలు పాటించి,వాహనాలు రోడ్డు మీద నిలిపవద్దన్నారు డీజేలు, అధిక శబ్దం చేసే లౌడ్స్పీకర్లు ఉపయోగించవద్దన్నారు.ఇతర మతాల భావాలను గౌరవించాలని,ప్లాస్టిక్, రసాయన పదార్థాలు నీటిలో వేయవద్దన్నారు.అనుమానాస్పద వ్యక్తులు,వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.పిల్లలు,వృద్దులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని,పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో మామూనూర్ ఏసిపి వెంకటేష్,గీసుగొండ సీఐ మహేందర్ ఉన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శం



సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న

ప్రజా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

లక్షల కోట్లు దోచుకున్న దొంగలు గత పాలకులు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

టేకుమట్ల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ సందర్భంగా గురువారం టేకుమట్ల మండల కేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజ లో పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకున్న పలువురి లబ్ధిదారుల ఇండ్లకు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు నేరుగా వెళ్లి సొంతిల్లు కల నెరవేరిందా అమ్మ అని పలువురి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్షల కోట్ల రూపాయల కుంభకోణం చేసి ప్రజాధనాన్ని దోచుకున్న దొంగలు బిఆర్ఎస్ నాయకులు అని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం హేయమైన చర్య అని, ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న ప్రజా నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై నాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి,మాదం కొమురయ్య, వంగ కుమారస్వామి, ఎల్లబోయిన రాజేందర్, కొయ్యల చిరంజీవి, పెరుమాండ్ల మొగిలి, నూ నేటి రమేష్, అల్లం ఓదేలు తదితరులు పాల్గొన్నారు.







# గొడవలు వద్దు.. రాజీలు ముద్దు

కన్నాయిగూడెం ఎస్ఐ ఈ వెంకటేష్

కన్నాయిగూడెం, సెప్టెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య): వివాదాలను పెంచుకుంటే జీవితాంతం కొనసాగుతాయని రాజీ మార్గం రాజా మార్గమని కన్నాయిగూడెం ఎస్ఐ ఈ వెంకటేష్ పిలుపు నిచ్చారు. వివాదాలు పెంచుకుంటే జీవితాంతం కొనసాగుతాయని కలిసిపోవాలనే నిర్ణయానికి వస్తే వెంటనే సమసి పోతాయని ఆయన అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికారి సంస్థ ఆధ్వర్యంలో జెఎఫ్సిఎం కోర్టు, ములుగులో సెప్టెంబర్ 4 నుండి సెప్టెంబర్ 13 వరకు నేషనల్ లోక్ అదాలత్ జరుగుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, వివాహబంధం, చిన్నచిన్న దొంగతనం వంటి రాజీ చేయదగిన కేసులను కాంప్రమైజ్ చేసుకుని పూర్తిగా క్లోజ్ చేసుకోవచ్చని చెప్పారు. కాబట్టి కేసులు ఉన్నవారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇందుకోసం ఫిర్యాదు దారులు మరియు నిందితులు ఇద్దరూ తమ ఆధార్ కార్డు తీసుకుని కోర్టుకు హాజరుకావాలని ఎస్ఐఐ వెంకటేష్ సూచించారు.

# ఎమ్మెల్యేకు వినతి పత్రం



వర్ధన్నపేట సెప్టెంబర్ 4 (మేజర్ న్యూస్ సూర్య) : వర్ధన్నపేట మున్సిపాలిటి పరిధిలోని రెండవ వార్డులో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరుతూ అదే వార్డుకు చెందిన అనిమిరెడ్డి రాంచంద్రారెడ్డి గురువారం వర్ధన్నపేట ఎ మ్మెల్యే కేఆర్ నాగరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ 2వ వార్డులో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని వర్షం కురిసినప్పుడు నీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బంద లకు గురవుతున్నారని ఎమ్మెల్యే నాగరాజును కలిసి సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయం కాపీని అందజేయడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే సానుకులంగా స్పందించి రోడ్డు నిర్మాణానికి నిధులు వ జూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# మృతుల, బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



చిట్యాల, సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్: మండలంలోని చల్లగరిగలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన బాధిత కుటుంబాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మెరుగు భావణ బుషి, ఓరుగంటి రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే రమణారెడ్డి పరామర్శించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన రావుల శ్రీనివాస్, రావుల మధుకర్ లు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద చికిత్స పొందుతుండగా వారిని పరామర్శించి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కర్రె అశోక్ రెడ్డి, ఏరుకొండ రాజేందర్ గౌడ్, దామెర రాజు, పోషాల అరవింద్, గొల్లపల్లి సురేష్, మార్క నగేష్, ఇంజపెల్లి విద్యాసాగర్, సిరిపల్లి మురళీకృష్ణ, కలికోట రాకేష్, నాగరాజు, తిరుపతి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులు 12 మంది




**పెద్దవంగర సెప్టెంబర్ 4 (సూర్య న్యూస్) :** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా 12 మంది ఎంపికయ్యారని మండల విద్యాశాఖ అధికారి బుదారపు శ్రీనివాస్ అన్నారు. సెప్టెంబర్ 5 గురు పూజోత్సవం పురస్కరించుకొని, ప్రభుత్వం అధికారికంగా సెప్టెంబర్ 6న మండల విద్యా వనరుల భవనం నందు ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పి.కళాధర్(జిహెచ్ఎం) ఔతాపురం, రవీందర్ రెడ్డి (పిఎస్ హెచ్ఎం)ఎంపీపీఎస్ వద్దేకొత్తపల్లి, రాజలింగం( మ్యాథ్స్) జెడ్ పి హెచ్ ఎస్ పెద్దవంగర, రమేష్ బాబు(సోషల్) జెడ్పిహెచ్ఎస్ బొమ్మకల్, వెంకటేశ్వర్లు (ఇంగ్లీష్) జెడ్పిహెచ్ఎస్ అవుతాపురం, లక్ష్మణ్ (ఎస్ జి టి) ఎంపీపీఎస్ చిన్నవంగర, సత్యనారాయణ (ఎస్జీటీ) ఎంపీపీ ఎస్ పెద్దవంగర ఎక్స్ రోడ్డు, సురేష్ (ఎస్ జి టి) రాజమన్సింగ్ తండా, బాలరాజు (ఎస్జీటీ) ఎంపీపీఎస్ పోచారం, ప్రణతి (ఎస్జిటి) ఎంపీపీఎస్ బొమ్మకల్, సైదమ్మ (ఎస్ ఆర్ టి హిందీ) కేజీబీవీ పెద్దవంగర, సంతోష్ (సిఆర్పి) ఎంఆర్సి పెద్దవంగర. ఒక సన్మాన కార్యక్రమానికి ఉపాధ్యాయులందరూ హాజరుకావాలని ఎంఈవో శ్రీనివాస్ తెలిపారు.

# ఘనంగా కుంకుమార్చనలు

## - ప్రత్యేక పూజలతో భక్తి పారవశ్యంలో భక్తులు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** జనగామ జిల్లా కేంద్రంలోని విలాస్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.కొత్త శ్రావణి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చనలు ఘనంగా జరిపారు. పెద్ద సంఖ్యలో మహిళలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని గణపతిని ఆరాధించారు. భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న వితరణ కార్యక్రమంచేశారు, కాలని వాసులు పెద్దలు,యువకులు, పిల్లలు అందరూ ఉత్సాహంగా పాల్గొని మండపాన్ని సందర్శించారు. పూజా కార్యక్రమాలలో పాల్గొన్న పూజారి కృష్ణా వినాయకుని ఆరాధనతో విఘ్నాలు తొలగిపోతాయని, కుటుంబ సుఖశాంతులు కలుగుతాయని భక్తులకు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మహిళలు భాగ్య ,నాగలక్ష్మి కల్పన పద్మ ,మాధవీ ,మమత ,కమల స్వరూప,మంజుల ,లలిత ,కవిత ,శారద ,సరిత ,పావని ,కళావతి శ్రీలత ,విమల కాలనీ వాసులు తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# ముదిరాజ్ లను బీసీఏ లో చేర్చాలి

## - ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఒద్ది శ్రీను ముదిరాజ్



పెద్దవంగర సెప్టెంబర్ 4 (సూర్య న్యూస్) ముదిరాజ్ లను బిసి–డి నుండి బిసి–ఎ లో చేర్చాలని వడ్డే కొత్తపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఒద్ది శ్రీను ముదిరాజ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముది రాజులను బిసి–డి నుంచి బీసీఎలో చేర్చుతామని హామీ ఇచ్చిన సంగతి మర్చిపోతే ఎలా అని మండలిలో తీన్మార్ మల్లన్న ముదిరాజ్ ల గురించి మాట్లాడడం హర్షించదగ్గ విషయమని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులను బీసీఏలో చేర్చాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అధ్యక్షుడు ఒద్ది శ్రీను ముదిరాజ్ అన్నారు.

# ఉపాధిహామీ చట్ట పరిరక్షణ కోసం పోరాడాలి




**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు సమైక్యంగా పోరాడాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. గురువారం జనగామలో జరిగిన జిల్లా వ్యవసాయ కార్మిక మూడో మహాసభకు పిట్టల కుమారస్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ పోరాటాలతో సాధించుకున్నహక్కుల్ని పాలకులు కాలరాస్తున్నార న్నారు. ఇండ్ల స్థలాల కోసం కోసం పక్కా గృహాల కోసం సంక్షేమ పథకాల కోసం పోరాడాలన్నారు. ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలను పాలకులు విస్మరించారని వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12000 ఇస్తామన్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు పరచాలన్నారు. సామాజిక పెన్షన్లు నాలుగు వేలకు ,వికలాంగుల పెన్షన్ ఆరు వేల కు పెంచాలన్నారు .వ్యవసాయ కార్మికులకు ఆరు వేలు పెన్షన్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర నాయకులు మోతే లింగారెడ్డి ప్రసంగిస్తూ సెప్టెంబర్ 8న డిమాండ్ల సాధనకై కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాలు జయప్రదం చేయాలన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి ప్రసంగిస్తూవ్యవసాయ కార్మిక పోరాటాలకు సిపిఐ ఎల్లవేళలా అండగా ఉంటుంద న్నారు. మహిళా సమాఖ్య నాయకురాలు పాతూరి సుగుణమ్మ, రైతు సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఆది సాయన్న, సొప్పరి సోమయ్య , ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ దళిత సంఘం జిల్లా కార్యదర్శి పైసా రాములు, కుమార్ ప్రసంగించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా బెజగం ఎల్లయ్య,ప్రధాన కార్యదర్శిగా పిట్టల కుమార్ 15 మందితో జిల్లా సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బ్యూటిషన్ విభాగంలో మహానంది-2025 అవార్డు అందుకున్న రుద్రోజు స్వాతి




**దేవరుప్పుల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య):** బ్యూటిషన్ విభాగంలో ప్రతిభ కనబరిచి మహానంది – 2025 అవార్డు అందుకున్న దేవరుప్పుల మండలంలోని ధర్మపురం గ్రామానికి చెందిన రుద్రోజు ప్రదీప్ కుమార్ కూతురు ఫౌండర్ మేకప్ ఆర్టిస్ట్ రుద్రోజు స్వాతి. హైదరాబాద్ లో జరిగిన ది పవర్ ఆఫ్ ఇండియన్ బ్యూటీ అసోసియేషన్ ఓలీ ఫైర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్యూటిషన్ పోటీలలో సృజనాత్మకత నైపుణ్యం ప్రదర్శనతో ఆకట్టుకుని తమ ప్రతిభ కనబరిచి అత్యంత ప్రతిష్టాత్మక మహానంది పురస్కారం అందుకున్న స్వాతిని పలువురు అభినందించి భవిష్యత్తులో ఇంకా మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# ఐసిడిఎస్‌లో 27 సంవత్సరాలుగా సేవలందించిన రాపోలు యాదమ్మ

## - ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివి ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి

**కొడకండ్ల,సెప్టెంబర్4 మేజర్ న్యూస్ (సూర్య)** గురువారం కొడకండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టుకొడకండ్లఅంగన్వాడిసెంటర్1 హెల్పర్ 1998 సెప్టెంబర్ 28న రాపోలు యాదమ్మ ఉద్యోగంలో చేరడం జరిగింది. అప్పటినుండి 27 సంవత్సరాలుగాఅంకితభావంతో పనిచేసి ఉమ్మడి వరంగల్ జిల్లాగ ఉన్నప్పుడు ఉత్తమ ఆయమ్మగా రెండు సార్లు అవార్డులు లభించాయి, అదేవిధంగా కూడా జనగామ జిల్లా నుండి రెండుసార్లు ఉత్తమ ఆయమ్మగా అవార్డు కూడా పొందింది. గురువారం ఆమె పదవి విరమణ చేయడం అంటే అక్కడ ఉన్న తల్లులు చాలా బాధాతప్త హృదయంతో ఆమెకు వీడికోలు పలికారు. ఎంతో మంది తల్లులు యాదమ్మకు రుణపడి ఉంటామని, మా పిల్లలను ఆమె పిల్లలుగా చూసుకుంటూ ఉండేది. యాదమ్మ మాట్లాడుతూ నా వంతు గా నేను చేసినటువంటి ఈ సేవకు గురువారంతో ముగియటం చాలా బాధగా ఉందని ఆమె అన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నో అవార్డులు, ప్రశంసలు మరియు ప్రేమాభిమానాలతో నడిచి గురువారం ఉద్యోగ విరమణ చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రాజెక్టు సిడిపిఓ సత్యవతి, సెక్టార్ సూపర్వైజర్ సరళ, మొండ్రాయి సెక్టార్ సూపర్వైజర్ ఝాన్సీ, ఆఫీసు స్టాఫ్ నవీన్ నాయుడు, కోఆర్డినేటర్ సోమన్న, స్థానిక హెడ్ మాస్టర్ ప్రభాకర్, కవిత, వెంకన్న, అంగన్వాడీ టీచర్ మహిముదా కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



### లంబాడి జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలనే

# కుట్రను ప్రోత్సహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మాజీ ఎంపీ సోయం బాబురావుల దిష్టిబొమ్మ దగ్ధం**



**కొడకండ్ల సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)** కొడకండ్ల మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు. మాజీ ఎంపీ సోయం బాబురావుల దిష్టిబొమ్మలను బస్టాండ్ చౌరస్తాలో దగ్నం చేయడం జరిగింది. లంబాడి జైంట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు బానోతుమహేందర్ నాయక్. భూక్య శ్రీను నాయక్. ధరావత్ మహేష్ నాయక్. లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుగులోతు వీరేష్ నాయక్. కలిసి మాట్లాడుతూ లంబాడి జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలని ఇటీవల సుప్రీం కోర్టులో పిటిషన్ వేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో పిటిషన్ వేయించడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మోసపూరితమైన కుట్రను తీవ్రంగా ఖండిస్తున్నాం. భారత రాజ్యాంగం ఎస్టి ల రిజర్వేషన్ 342 ప్రకారమే లంబాడి జాతిని ఎస్టి జాబితాలో కలపడం జరిగింది. తెల్లం వెంకట్రావు ఆరోపణ నిజంకాదని లంబాడి జాతి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నదని పేర్కొంటున్నాము. లంబాడి, కోయ జాతుల మధ్య విద్వేషాలు సృష్టించి, రాజకీయ పబ్బం గడపడానికి జాతిని అడ్డుపెట్టుకుని లబ్ది పొందాలని చూస్తున్నారు. ఈ విధంగా అన్నదమ్ములలా కలిసి మెలిసి ఉన్న లంబాడి కోయ జాతుల మధ్య విబేధాలు సృష్టిస్తున్నారు. సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే గా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గం లో "ఫార్మాసిటీ" కేంద్రం తీసుకురావాలని ప్రయత్నం చేయగా, అక్కడ ఉన్న లంబాడీలు అడ్డుకోగా, ఫార్మాసిటీ కేంద్రం ప్రతిపాదన వెనుకకు తీసుకున్నారు. ఈ విషయాని మనసులో పెట్టుకుని ముఖ్యమంత్రి ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాపూరావును బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలోకి తీసుకుని, అప్పటికే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిఉన్న తెల్లం వెంకట్రావుని కలుపుకొని లంబాడీలను అణగదొక్కాలని కుట్రపన్నినారు. (సుప్రీం కోర్టులో లంబాడీ జాతిని ఎస్టి జాబితా నుండి తొలగించాలనే కేసుపై ముఖ్యమంత్రి మౌనం వహించడం వెనుక కుట్ర వున్నట్లు అనుమానించవలసి వస్తున్నది) శ్రీ తెల్లం వెంకట్రావుని మేము సూటిగా ప్రశ్నిస్తున్నాం. రాష్ట్రంలో లంబాడి బంజారా ప్రజలు దాదాపుగా యాభై లక్షల పైన ఉన్నారని ఒక సందర్భంలో లంబాడి ఓట్ల తో ముఖ్యమంత్రి సీట్లో కూర్చున్నానని స్వయంగా ఆయనే ఒక బహిరంగ సభలో చెప్పడం జరిగింది రేవంత్ రెడ్డికి లంబాడీలపై ఏమాత్రం ప్రేమ ఉన్న తైలం వెంకట్రావు. మాజీ ఎంపీ బాబురావు కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేసి ఆయన నిజాయితీని సాటుకోవాలని లేనియెడల లంబాడీల సత్తా ఏంటో చూపిస్తామని వారు హెచ్చరించారు. నాటి కాంగ్రెస్ పార్టీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ. 1976 న లంబాడి బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్పించి రిజర్వేషన్ కల్పించడం జరిగింది. నాటి కాంగ్రెస్ పార్టీ లంబాడీలను తొలగించాలని కుట్ర పన్నుతుంది దీన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఈనెల 9 న ఉమ్మడి వరంగల్ జిల్లాలో కేంద్రంలో పదివేల పంది లంబాడీలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నామని పాలకుర్తి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో లంబాడీలు స్వచ్ఛందంగా తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి జెంట్ యాక్షన్ కమిటీ లాకావత్ వెంకట్ నాయక్. లకవత్ సురేష్ నాయక్. లకవత్ నాగరాజు నాయక్. గుగులోతుమహేష్ నాయక్. సాయికుమార్ భూక్యకిషన్ ధరావత్ శ్రీను ధర్మానాయక్. యాకుబ్ తుకారాం ఉపేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల అభివృద్ధిలో తన పాత్ర ప్రముఖమైనది



**- ప్రిన్సిపాల్ ఉపేందర్ రావ్**

**- జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అంజుమ్ సుల్తానా ఎంపిక**

**నెల్లికుదురు సెప్టెంబర్4 మేజర్ న్యూస్(సూర్య)** విద్యార్థులకు ఎప్పటికప్పుడు నూతన శైలిలో బోధిస్తూ, విద్యార్థుల అభివృద్ధిలో అంజుమ్ సుల్తానా ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు అన్నారు. గురువారం పీఎం శ్రీతెలంగాణ ఆదర్శ పాఠశాలలో టిజిటి సోషల్ బోధన ఉపాధ్యాయురాలు అంజుమ్ సుల్తానా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయఅవార్డు గ్రహీతగా ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ ఉపేందర్ రావు మాట్లాడుతూ విద్యలో నూతన సృజనాత్మక పద్ధతులలో బోధించడం విద్యార్థులకు మోటివేషన్ గైడ్‌గా వ్యవహరించడం, స్టేట్ రిసోర్స్ పర్సన్ గా, సబ్జెక్టు పరంగా అన్ని శిక్షణా తరగతులకు హాజరై, ట్రైనీగా వ్యవహరిస్తూ, తెలుసుకున్న విషయాలన్నీ పాటిస్తూ బోధించడం, విద్యార్థుల అభివృద్ధికి నిరంతరం శ్రమించినందుకు ఈఅవార్డు దక్కించుకున్నారని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించడంలో తనదైన శైలి కనబరుస్తారని అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అవార్డు గ్రహీత అంజుమ్ సుల్తానాను అభినందించారు.

## గ్రామపంచాయతీకి వీధి దీపాల బహుకరణ



**కొడకండ్ల సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య)** గురువారం రోజున కొడకండ్ల గ్రామపంచాయతీ కార్యాలయానికి గత కొద్ది రోజులుగా వీధి దీపాలు వెలగటం లేదు అని గమనించి కొడకండ్లకు మావంతు సహాయంగా కొన్ని ఎల్ఈడి బల్బులను కుందూరు అమరేందర్ రెడ్డి మరియు మసురం వెంకటనారాయణ వీధి దీపాలను కొడకండ్ల గ్రామపంచాయతీకి అందించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం. రాము, మాజీ మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు దికొండవేంకటేశ్వర రావు, కోటగిరికుమార్, కుంచంహరీష్, వెంకటేష్, కుంచం సునీల్ పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు



**పెద్దవంగర, సెప్టెంబర్ 4, (సూర్య న్యూస్) :** జనసురక్ష క్యాంపులో భాగంగా పెద్దవంగర మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత పై రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా తరఫున అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్బిఐ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి బ్యాంకు ఖాతా అవసరని, ప్రతి ఒక్క ఖాతాదారుడు కేవైసీని అప్డేట్ చేసుకోవాలని, అదేవిదంగా ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన, పథకాలపైన అవగాహన కల్పించడంతోపాటు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని, టోల్ ఫ్రీ నెంబర్ 1930 కంప్లైంట్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో , ఎండిఓ డిబోజిట్ బరుయ , ఎల్డిఎం యాదగిరి, బీసీ రాజు, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ షరీఫ్, శ్రీను, శ్యామ్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు




**గూడూరు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ (సూర్య ):** గురువారం రోజున మండలంలోని సీతానగరం గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన ఆశ్రమ హై స్కూల్ లో సెప్టెంబర్ 5 గురుపూజోత్సవం ఆరోజు ప్రభుత్వ సెలవు దినం కావడంతో ఒకరోజు ముందుగానే విద్యార్థులు పాఠశాల ప్రిన్సిపాల్ పుల్సం శ్రీనివాస్ ఉపాధ్యాయులను పూలమాలలతో సత్కరించి ఘనంగా గురుపూజోత్సవాన్ని జరుపుకున్నారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ పులుసం శ్రీనివాస్ మాట్లాడుతూ గురువు విద్యార్థి జీవిత మార్గదర్శకుడుఅని విద్యార్థులు క్రమశిక్షణగా తమకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని గురువు సూచించిన విధంగా పట్టుదలతో చదివి తమకు విద్యను బోధించిన గురువులకు మంచి పేరును తీసుకురావాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బంజారాల రౌండ్ టేబుల్ సమావేశం జయప్రదం చేయండి



**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య:** జనగామ గిరిజన తెగల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ రాజకీయపబ్బం గడుపుకుంటున్న సోయం బాబురావు తెల్లం వెంకట్రావు లను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని రాజ్యాంగ హక్కులను భారత పార్లమెంట్ ను అవమాన పరుస్తూ బంజారా జాతిని అవహేళన చేస్తూ ఆత్మగౌరవాన్ని ఆత్మాభిమానాన్ని కించపరుస్తుండడాన్ని నిరసిస్తూ జనగామ జిల్లా కేంద్రంలో విజయ ఫంక్షన్ హాల్ లో దివి ఐదో తారీకు శుక్రవారం నాడు నిర్వహించనున్న రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని బంజారా నాయకులు PCC సభ్యులు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, మూఢ్ లక్ష్మణ్ నాయక్ అజ్మీరా స్వామి నాయక్ వాంకుడోతు అనిత పిలుపునిచ్చారుగురువారం నాడు జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జనగామ జిల్లా బంజారాల రౌండ్ టేబుల్ సమావేశం పోస్టర్ లాకావత్ నరేష్ నాయక్ భూక్యా వాసు నాయక్ అధ్యక్షతన ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోయం బాబురావు గతంలో టిఆర్ఎస్ పార్టీలో ఉండి బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, తరువాత బిజెపిలో చేరి అదే నినాదాన్ని ఇచ్చారని నేడు కాంగ్రెస్ పార్టీలో చేరి బంజారాలను ఎస్టి జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటీషన్ వేయడాన్ని ఖండిస్తున్నామని బంజారా తెగను కించపరుస్తూ ఆత్మవభిమానాన్ని ఆత్మగౌరవాన్ని అవహేళన చేస్తూ బంజారా తెగను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి రాజ్యాంగ హక్కులను భారత పార్లమెంట్ ను అవమానిస్తున్న సోయం బాబురావు తెల్ల వెంకటరావులను కాంగ్రెస్ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు, వీరిని కాంగ్రెస్ పార్టీలో నుంచి బహిష్కరించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున బంజారాలను చైతన్యం చేసి భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళిక కోసం జిల్లాలోని 12మండలాలలో గల బంజారా మాజీ ప్రజాప్రతినిధులు ఉద్యోగులు విద్యావంతులు డాక్టర్ లు వ్యాపారస్తులు వివిధ బంజారా సంఘాల నాయకులు వివిధ రాజకీయ పార్టీలలోని బంజారా నాయకులు ఈ సమావేశంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

తెలంగాణ ప్రాంతంలో బంజారాలకు సుమారు 500 సంవత్సరాల చరిత్ర ఉన్నదని ఆనాడు మహమ్మద్ కులీ కుతుబ్ షా పరిపాలిస్తున్న కాలంలో బంజారాలను నివసించినట్లు ఆధారాలు ఉన్నాయని గోల్కొండ కోటలో బంజారా సేవాలాల్ దర్వాజను ఏర్పాటు చేశారని 1720 నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నేడు తెలంగాణ రాష్ట్రంలో బంజారాలు నివసిస్తున్నారని నిజాం కాలంలో జన గణనలో నాలుగు లక్షల పైచిలుకు బంజారాలు ఉన్నట్టు ఆధారాలు ఉన్నాయని తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన ఉద్యమంలో బంజారాలు అగ్ర బాగానే ఉన్నారని ఆనాడు నిజాం సంస్థానంలో రాజకర్ సైన్యాలు బంజారా నాయకుడైన దళ కమాండర్ జాటోత్ టాను నాయక్ ను అత్యంత కిరాతకంగా 1950 మార్చి 20న మొండ్రాయి గ్రామంలో హతమార్చారని వారు గుర్తు చేశారు. ఆదివాసీ నాయకులమని చెప్పుకుంటున్న సోయం బాబురావు తెల్ల వెంకటరావులు అటవీ హక్కుల చట్టాన్ని పీసా చట్టాన్ని ,1/70 యాక్ట్ ను అదే విధంగా ఏజెన్సీ ప్రాంతాలలో 100% ఉద్యోగాలకు గిరిజనులకు ఇవ్వాలని జీవో నెంబర్ 03ను సాధించుకోవడం కోసం సోదర కోయ గుండు తెగలకు కావలసిన సౌకర్యాల కోసం ఉద్యమాలు చేయకుండా బంజారాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గిరిజన తెగల మధ్య వైషమ్యాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో భూక్యా చందు నాయక్, మాజీ MPTC కొర్ర కాలురాం నాయక్, మాజీ సర్పంచ్ భూక్యా కోట నాయక్ దరావత్ శంకర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్ భూక్యా శివరాం నాయక్ ధరంసోత్ కొమురెల్లి నాయక్, గూగులోత్ కనకరాజు, గూగులోత్ వెంకట్ నాయక్, జాటోత్ గోర్ సింగ్ నాయక్, గూగులోత్ భాస్కర్ నాయక్, బానోత్ జవర్ లాల్ ధరంసోత్ శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు

## కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**పెద్దవంగర సెప్టెంబర్ 4 (సూర్య న్యూస్)** పెద్దవంగర మండలంలోని చిట్యాల గ్రామంలో కౌండిన్య యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గౌడ సంఘం అధ్యక్షుడు మొగులగాని హరీష్, కోయ్యాడి ముఖేష్, రాయిపల్లి సత్యనారాయణ, యాకయ్య, రామ్మూర్తి, రాములు, సాయి, మధు, ఉపేందర్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి 516 రకాల పిండి వంటలు, స్వీట్లుతో మహా నైవేద్యం



**పాలకుర్తి సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండల కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వినాయక మండపంలో మహిళలు భక్తిశ్రద్ధలతో తయారు చేసిన 516 రకాల పిండి వంటలు, స్వీట్లుతో గణపయ్యకు మహా నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సోమయ్య, కోశాధికారి చిలుకమారి సోమేశ్వర్, తమ్మి రాం బాబు, భాను, ప్రదీప్ కుమార్, సోమేశ్వర్, రాము, సత్తిబాబు, అల్లాడి వెంకన్న, కృపాకర్, రత్నాకర్, తమ్మి రమేష్ పాల్గొన్నారు.

## మోషన్ కాలేజిలో అన్నప్రసాద వితరణ



**హసన్పర్తి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య )** హసన్పర్తి ఎర్రగట్టు గుట్ట వద్ద గల మోషన్ జూనియర్ కాలేజీ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మహా అన్నదాన వితరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మోషన్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎనిమిది రోజుల నుండి గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. అన్నదానం కార్యక్రమం చేపట్టగా పెద్ద సంఖ్యలో విద్యార్థులు, కాలనీ భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, కాలేజీ సభ్యులు వడ్లకొండ సుమలత, సుష్మిత, సిద్దేష్ గౌడ్, రాజు, సుమన్, మౌనిక, పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద కార్యక్రమానికి విచ్చేసిన డీసీపీ



**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ చిన్న మోరి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం ముఖ్యఅతిథిగా డిసిపి రాజమహేంద్ర నాయక్ విచ్చేశారు. ఈగల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నదాతలు, శ్రీధర్ వారి దంపతులు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. పాల్గొన్నవారు దుబాయ్ శ్రీను గోరంతల సునీల్ భానుచందర్ శరత్ రాము సాయి తదితరులు పాల్గొన్నారు,

## ప్రజలకు చేదోడువాదోడుగా నిలుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు వెంకటేష్
- బాధితులకు సీఎం సహాయనిధి చెక్కును అందించిన నాయకులు



**నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య)** ప్రజలకు చేదోడు వాదోడుగా,ప్రజల కష్టాలలో ఆపన్న హస్తంగా నిలుస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు ఈసంపల్లి వెంకటేష్ అన్నారు. గురువారం మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన గద్దలఎల్లయ్య ఇటీవలె వెన్నుపూస సర్జరీ చేయించుకొని సీఎం సహాయనిధికి దరఖాస్తు పెట్టుకోగా ఎంఎ ్ల పోరిక బలరాంనాయక్ చోరవతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయనిధి కింద విడుదలైన 52,000 చెక్కును ఎల్లయ్య భార్య గద్దల నీలమ్మకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో గ్రామశాఖఅధ్యక్షులు వెంకటేశ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈసంపల్లి మల్లయ్య,ధర్మారపు శ్రీకాంత్,ఎస్కే సమాజ్ పాషా,గద్దల ఐలయ్య,పారిపెల్లి శేఖర్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ






**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):** భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల పార్టీ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా గురువారం విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ సునీత రాణి, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపల్లి పృథ్వీరాజ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించి ట్రిపుల్ ఐటీ లో ఎక్కువ సీట్లు పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభివృద్ధికి దోహదపడే విధంగా సైకిళ్ల పంపిణీని చేపట్టామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి 7వ తరగతి నుంచి 10 తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థం సైకిళ్ల పంపిణీ చేపట్టడం మంచి విషయం అన్నారు. పదిలో విద్యార్థులు కష్టపడి మంచి మార్కులు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, పంచాయతీ కార్యదర్శి మధు, ఏఓ రామ్ కిషన్ రాజు, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, నవీన్ కుమార్, బిజెపి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకుతోట శాంతారాం కర్ణకు రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ అవార్డు



**హసన్పర్తి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య)** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ 22వ వార్షికోత్సవము, ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ అవార్డులను ప్రకటించారు. సురవరం ప్రతాపరెడ్డి( పొట్టి శ్రీరాములు) తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు నందు నిర్వహించారు. హసన్పర్తి 66వ డివిజన్ కేంద్రంలోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ( రాంబాబు) కు లోక్ సత్తా అధ్యక్షులు, మాజీ ఐఏఎస్ అధికారి జయప్రకాష్ నారాయణ చేతులమీదుగా అందించడం జరిగినది. ఆకుతోట శాంతారాం కర్ణ గత 36 సంవత్సరములుగా విద్యారంగంలో చేస్తున్న విశిష్ట సేవలకు నాయకత్వానికి పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్‌గా ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారు. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ప్రజలకు అవగాహన కల్పించడానికి వన మహెూత్సవ కార్యక్రమంలో ఇప్పటివరకు 30 వేల చెట్లను నాటి సంరక్షించడం ప్రతి సంవత్సరము 1500 మట్టి వినాయక విగ్రహాలను విద్యార్థులు తయారు చేయించి ఉచితముగా పంపిణీ చేయడం కాలుష్య రహిత దీపావళి, హెూలీ పండుగల నిర్వహణ, జల సంరక్షణ నీటి పొదుపు వారోత్సవాలు, ధరిత్రీ దినోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తూ పర్యావరణవేత్తగా గుర్తింపు తెచ్చుకున్నారు. వీరు విద్యా పర్యావరణ సామాజిక రంగంలో చేస్తున్న సేవలకు ఇప్పటివరకు ప్రభుత్వ, వివిధ స్వచ్ఛంద సంస్థలు జిల్లా రాష్ట్రస్థాయిలో 42 అవార్డులను వీరికి ప్రధానం చేయడం జరిగినది ఈ రాష్ట్రస్థాయి గురుబ్రహ్మ(బెస్ట్ ప్రిన్సిపాల్) అవార్డు అందుకున్న సందర్భంగా ఆకుతోట శాంతారామ్ కర్ణ( రాంబాబు) ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



# గణపతి సేవలో ఎస్సై పరమేశ్వర్

**శాయంపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య :** మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఆర్ఆర్ యూత్ సభ్యులచే కొలువుదీరి పూజలు అందుకుంటున్న మహాగణపతి ని గురువారం స్థానిక ఎస్సై జక్కుల పరమేశ్వర్, ఏఎస్సై కుమారస్వామి తో కలిసి విఘ్నేశ్వరునికి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడం ఆనందదాయకమని అన్నారు. యూత్ సభ్యులు భక్తి శ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని, ఇలాంటి అల్లర్లకు తావివ్వకుండా నిమజ్జనా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ కమిటీ సభ్యులు బాసని అఖిల్, వెంకటపతి, కోతాటి దినాకర్, పరిమళ్ల నోములేష్, దుంపల శ్రీధర్ రెడ్డి, చిందం సాయి, బాసని వినయ్, నడిగొట్టు రంజిత్,మెండు నితిన్, దుంపల అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహలపై అవగాహన సదస్సు



**పాలకుర్తి సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య)** పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామంలో మహర్షి విద్య మందిర్ పాఠశాలలోని పిల్లలకు బాల్యవివాహ చట్టాల గురించి స్కోప్ సంస్థ చైర్మన్ డా, బండి సాయన్న మరియు జనగామ జిల్లా కోఆర్డినేటర్ గడ్డం మనోజ్ కుమార్ ఆదేశాల మేరకు జనగామ జిల్లాలోని మరియు బాల్యవివాహాలు చేసుకోవడం వలన వచ్చే నష్టలా గురించి పిల్లలకి అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ :1098 పోలీస్ :100 స్కోప్ సంస్థ తెలియజేయండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం స్కోప్ యన్ జి ఓ దూసరి తరుణ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ పి. వి. చారీ,పాఠశాల సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు.

# అనాథ వృద్ధ శరణాలయంలో అన్నదానం



**దేవరుప్పుల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ సాయి ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబా నిర్వాహకులు దాట్ల యాకన్న ఆధ్వర్యంలో దాబా అండ్ రెస్టారెంట్ ఆవరణలో ప్రతిష్టించిన గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం నిమజ్జన కార్యక్రమం సందర్భంగా దేవరుప్పుల మండలంలోని సీతారాంపురం ప్రేమ సదన్ అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనం ఒక రోజుకు సరిపడా అన్నదానం చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేయడం సంతోషంగా ఉందని అన్నారు. విఘ్నేశ్వరుడి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారం




**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 04(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీతా రాణి ఘనంగా సన్మానించారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పుల్ల ప్రభావతి, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రవీందర్, సీతా మహాలక్ష్మి, సునీత, సుమలత, ఆర్. సునీత, భార్గవి, స్వరూప లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని, ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు.

# పేపర్ బాయ్స్ ని సన్మానించిన వాసవి క్లబ్




**హసన్ పర్తి, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ (సూర్య)** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పిలుపు మేరకు, హసన్ పర్తి క్లబ్, వాసవి వారోత్సవాల్లో భాగంగా గురువారం పేపర్ బాయ్స్ ని ఘనంగా సన్మానించారు. స్థానిక లక్ష్మి ఫంక్షన్ హాల్ లో సంద్రు నాగేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ చకిలం రాజేశ్వర్ రావు మాట్లాడుతూ.. మనకు రోజూ ఇంటికొచ్చే న్యూస్ పేపర్ చదువుతాం గాని, ఎండనక, వాననక, చలిని లెక్క చేయకుండా తెల్లవారు జామునే ప్రపంచం నలుమూలలా జరిగే వార్తలను పత్రిక ద్వారా అందించే పేపర్ బాయ్స్ నిగుర్తించి గౌరవించాలని వారికి సన్మానం చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్, విజయ్, రాకేష్, సాయినాథ్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి సిహెచ్.పురవర్ధన్, కోశాధికారి ఎన్. మాధవ శంకర్, మాజీ అధ్యక్షులు వి. భీష్మనాథం, మంచెన శ్యామ్ సుందర్, అల్లెంకి శ్రీనివాస్, గౌరిశెట్టి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




# శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం మహా అన్నప్రసాదం



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 04):-** జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం వద్ద జరుగుతున్న మహా అన్నప్రసాదం కార్యక్రమం. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో. గురువారం రోజు అన్న ప్రసాదం చేయడం జరిగింది. అన్నప్రసాదం దాత. కొత్తూరు వాసు గీత వారి దంపతులు, ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది. గణపతి చాలా మహిమగల గణపయ్య కోరిన కోరికలు నెరవేర్చేవారు అని తెలిపారు. శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ. కార్యకర్తలు గుదినేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, గట్టు దామోదర్,గట్టు రమేష్, శివ కుమార్. లింగమూర్తి , సత్తయ్య, శివాజీ , బాలాజీ, సంతోష్,బాబురావు, నరేష్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు,



# బయ్యారం రోడ్డుపై రైతుల రాస్తారోకో

## - భారీగా స్తంభించిన ట్రాఫిక్

**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 4.** మండలంలోని రైతులకు యూరియా సరఫరా కాకపోవడంతో గురువారం సొసైటీ ఎదురుగా ఉన్న ఇల్లందు -మహబుబాబాద్ ప్రధాన రోడ్డుపై రైతులు, మహిళలు పెద్ద ఎత్తున రోడ్డుకు అడ్డంగా పడుకొని తమ నిరసన వ్యక్తం చేశారు.రైతు బతకాలంటే యూరియా కావాలంటూ మొక్కజొన్న బతకాలంటే...యూరియా కావాలంటూ..పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో ను విరమింప చేసేందుకు ఎస్సై తిరుపతి రైతులకు ఎంత నచ్చచెప్పినప్పటికీ రెండు గంటలపాటు హైవే రోడ్డుపైనే రైతులు నిరసన వ్యక్తం చేయడంతో, రోడ్డుపై అటు ఇటు వైపుగా వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడి ట్రాఫిక్ కిలోమీటర్లు మేర స్తంభించింది. యూరియాను వెంటనే రైతులకు పంపిణీ చేయాలని,తమ పంటలను కాపాడాలని ఎస్సైని రైతులు వేడుకున్నారు.ఎస్సై మాట్లాడుతూ రైతులకు యూరియా వచ్చే విధంగా కృషి చేస్తానని ధర్నా విరమింప చేయమని,పలుమార్లు నిరసనలో పాల్గొన్న రైతులను కోరారు.ఈఆందోళన కార్యక్రమంలో బయ్యారం, ఇర్సులాపురం, వెంకట్రాపురం, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# విద్యార్థులే అధ్యాపకులైన వేళ

## - ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుక



**గూడూరు సెప్టెంబర్ 4మేజర్ న్యూస్ (సూర్య):** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం రోజున స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పరశురాములు అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కీ "శే " బాసని కనకలక్ష్మి కైలాసం జ్ఞాపకార్థం మండల టాపర్ కు నగదు బహుమతి



**శాయంపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య :** కీ "శే " బాసని కనక లక్ష్మి కైలాసం జ్ఞాపకార్థం వారి కుమారులు బాసని జయప్రకాష్ పదవ తరగతి లో 549 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచిన నామని అక్షయను అభినందించి నగదు బహుమతిగా రూ,, 5000 లను అక్షయ తల్లి దండ్రులు నామని శ్రీలత శివశంకర్ లకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి శ్రీలత రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మంచిగా చదువుకొని మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాసని వెంకటపతి,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన దొమ్మటి



**నడికుడ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** నడికుడ మండలంలో చోటుపర్తి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వేల్పుల రమేష్ కూతురు వేల్పుల శృతి (28)అడ్వకేట్ మరియు నడికూడ టౌన్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుప్పటి మొగిలి తల్లి దుప్పటి మరియమ్మ అకాల మరణం చెందగా వారి కుటుంబాలను పరామర్శించిన టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య. వారి వెంట కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాజీ కౌన్సిలర్స్ మడికొండ సంపత్, మడికొండ శీను పసుల రమేష్ నడికూడ మండల నాయకులు జిల్లా నాయకులు పరకాల మండల నాయకులు ఉన్నారు

# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





**కురవి సెప్టెంబర్ 5 ,మేజర్ న్యూస్ (సూర్య):** కురవి మండల కేంద్రం లోని గిరిజన ఆశ్రమ పాఠశాల,వసతి గృహం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వసతి గృహంలోని పరిసరాలు, కంప్యూటర్ ల్యాబ్, తరగతి గదులు ,టాయిలెట్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, లను పరిశీలించారు.ల్యాబ్లో పిల్లలు కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విధానాన్ని (కంప్యూటర్ తరగతులను) పరిశీలన అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను ఉపయోగించి విద్యార్థినిల యొక్క ప్రతిభలను వెలికి తీయాలన్నారు, సబ్జెక్టులో ప్రతిభ కనబరచడానికి టైం టేబుల్ ప్రకారం తరగతులు నిర్వహించాలన్నారు.స్వచ్ఛమైన త్రాగునీరు, నాణ్యమైన వేడి వేడి ఆహారాన్ని అందించాలని, పిల్లలకు వైద్య పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హాజరు శాతం పెంచాలని, అలాగే ఉపాధ్యాయుల బయోమెట్రిక్ విధానం ద్వారా తరగతి లకు క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు, భోజనం సిద్ధం చేసే సిబ్బంది సరియైన పద్ధతులను పాటిస్తూ భోజనం సిద్ధం చేసి వడ్డించాలని సూచించారు, నూతనంగా నిర్మించే ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వార్డులు ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సాధారణ ప్రసవాల వివరాలు, స్టోర్ గది, సిబ్బంది హాజరు పట్టిక లను పరిశీలించారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సూచించారు.షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో జరిగే వైద్య కార్యక్రమాలు శిబిరాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, మాతా శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు, ఏఎన్ఎం,ఆశా, అంగన్వాడి, కార్యకర్తలు కలిసి సమిష్టిగా క్షేత్రస్థాయిలో పనిచేసి వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ స్త్రీ శిశు సంక్షేమాల శాఖ ల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమం లో స్థానిక తహసిల్దార్ విజయ, ఎంపీడీవో వీరబాబు, మండల వైద్యాధికారి విరాజిత, తదితరులు పాల్గొన్నారు.



# హనుమంతుడికి పంచలోహ గద బహుకరణ





**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 4.** హనుంతుడికి తమ మొక్కు చెల్లించేందుకు శ్రీ కోదండ రామాలయంలోని హనుమంతుడికి పంచ లోహ గదను బయ్యారం మండల కేంద్రం కాకతీయ నగర్ కాలానికి చెందిన నంబూరి రామ కృష్ణ, సరస్వతి దంపతులు ఆలయ కమిటీ వారికి అందించారు.ఈ సందర్భంగా రామాలయ అర్చకులు సుదర్శనాచార్యులు గద బహూకరణ దాతలకు,ఆలయ సాంప్రదాయ ప్రకారం ఆ కుటుంబ సభ్యులకు ఘనంగా ఆహ్వానం పలికి, పూజలు నిర్వహించి గదను హనుమంతునికి బహుకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ గాథె కృష్ణారెడ్డి, పెద్దినేని వెంకటేశ్వరరావు,కొల్లా వెంకటేశ్వరావు, వైయస్ రెడ్డి, తిరుమల చంద్రా రెడ్డి,నంబూరు మధు, ఎల్లావుల మల్లయ్య, వేమిశెట్టి కోటేశ్వరరావు, పుట్టకుంట సత్తిబాబు, నంబూరి వెంకట పిచ్చయ్య, తిరుపతిరావు, సోమిరెడ్డి, బుచ్చయ్య, లింగయ్య, తిరుపతి, మాధవరావు,పాల్గొన్నారు.

## నడికుడ మండలం సేవాదళ్ అధ్యక్షుడుగా మేకల కుమారస్వామి నియామకం



నడికుడా సెప్టెంబర్ 4 మేజర్ న్యూ సూర్య : నడికుడ మండల సేవాదళ్ అధ్యక్షులుగా మేకల కుమారస్వామి నీ నియమిస్తూ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు

## గురుపూజోత్సవం సందర్బంగా గురువులకు సన్మానం



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,సెప్టెంబర్ 4** సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయునిగా అందించిన సేవల స్ఫూర్తిని మననం చేసుకుంటూ విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు విల్ పవర్ యూత్ అసోసియేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా గురుపూజోత్సవం సందర్భంగా మండలంలోని నర్సాతండ పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు బావ్ సింగ్, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్ అంగన్వాడి ఉపాధ్యక్షురాలు సుమిత్ర లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విల్ పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మంగునాథ్ రాథోడ్, ఉపాధ్యక్షులు గణేష్, కార్యదర్శి సాయికుమార్, శ్రీకాంత్, రవి, వీరన్న, మంగిలాల్, గాంధీ, తండా పెద్దలు, లక్ష్మణ నాయక్,మల్సూర్ నాయక్,గ్రామపంచాయతీ కార్యదర్శి శాంత కుమారి,గ్రామపంచాయతీ సిబ్బంది హరి పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు నీరజకు సన్మానం



**గూడూరు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్( సూర్య):** మండలంలోని భూపతి పేట గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఇంజపూరి నీరజ మేడం కు మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నిక కావడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చింతనూరు కృష్ణమూర్తి ఉపాధ్యాయ బృందం నీరజ మేడంను ఘనంగా సన్మానించడం సన్మానించారు. నీరజ మేడం గత 23 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణిస్తున్నారని ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎన్నిక కావడంతో గ్రామస్తులందరూ అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఇంకా ఇలాంటి ఉత్తమ అవార్డులు ఎన్నో అందుకోవాలని కోరారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



## - శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేత

**కేసముద్రం,సెప్టెంబర్ 4:** భారతదేశ రెండవ రాష్ట్రపతి,గొప్ప విద్యావేత్త అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించు కొని విద్యారంగంలో ఉపాధ్యాయులు చేసే నిస్వార్థ సేవలను,అంకిత భావాన్ని గౌరవించు కోవడానికి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురువారం కేసముద్రం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అమీనాపురం లోని గౌడ సంఘం ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేసముద్రం మండల విద్యాశాఖాధి కారి కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు అంకితభావం, కృషికి కృతజ్ఞతలు తెలియజేయడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఉపాధ్యాయుల సేవలను గౌరవిస్తూ, విద్యార్థులకు జ్ఞానాన్ని పంచే గురువుల త్యాగాలను స్మరించు కుంటూ,వారి అద్భుతమైన కృషికి ధన్యవాదాలు తెలుపు తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు.విద్యార్థులను జ్ఞానవంతులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర అమూల్యమైనదని, వారు అందించే మార్గదర్శకత్వం,బోధన, ప్రోత్సాహం విద్యార్థుల భవిష్యత్తును రూపు దిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని,ఉపాధ్యాయులు తమ జీవితాలను విద్యార్థుల అభివృద్ధికి అంకితం చేస్తారని,వారి అద్భుతమైన కృషిని స్మరించుకుంటూ,వారి పట్ల హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం లోని 21 మంది ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, ప్రశంసా పత్రాలు జ్ఞాపికలు అందజేశారు.ఉత్తమ ఉపాధ్యాయులు, సన్మాన గ్రహీతలలో..1 బందెల రాజు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, కేసముద్రం స్టేషన్ 2) బద్దెపురి అంజయ్య, స్కూల్ అసిస్టెంట్ పెనుగొండ హైస్కూల్ 3) చీకటి వెంకట్రాం నర్సయ్య, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం విలేజ్ హైస్కూల్ 4) గుంటి కుమార స్వామి, స్కూల్ అసిస్టెంట్ కేసముద్రం స్టేషన్ 5) గుడిబోయిన గోపికృష్ణ, స్కూల్ అసిస్టెంట్ తాళ్ల పూసపల్లి హైస్కూల్ 6) మాంకాలి యాకాంబరం, స్కూల్ అసిస్టెంట్ కల్వల హైస్కూల్ 7) షేక్ మునీర్ అహ్మద్,ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం. భవాని గడ్డ తండా 8) పోతుగంటి సరిత, ఎస్జీటీ ఎంపీయూపీఎస్ రంగాపురం 9) జె సువర్ణ, ఎస్జీటీ ఎంపీపీఎస్ మానసింగ్ తండా 10) జయ్యారపు స్వప్న, ఎస్జిటి ఎంపీపీఎస్ ఎస్టీ కాలనీ 11) తాళ్లపెల్లి రమేష్, ఎస్జీటీ ఎంపీపీఎస్ చైతన్య నగర్ 12) కడుదుల శ్రీధర్, ఎస్జిటి ఎంపీపీఎస్ చంద్రు తండా, వెంకటగిరి 13) సింగారపు ఉపేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ మాతృతండా 14) శివంగారి సురేందర్, ఎస్జీటీ ఎంపీపీఎస్ ముత్యాలమ్మ తండా, మహమూద్ పట్నం 15) నలబోల రేవతి, ఎస్జిటి ఎంపీపీఎస్ దన్నసరి 16) బానోత్ హరికిషన్, ఎంపీపీఎస్ కాట్రపల్లి 17) అయిత ప్రణీత, ఎంపీపీఎస్ కేసముద్రం స్టేషన్ 18) సి.హెచ్ స్వరూప, ఎస్జీటీ ఎంపీపీఎస్ కల్వల 19) తమ్మె శ్రీనివాస్, ఎస్జిటి ఎంపీపీఎస్ క్యాంపు తండా 20) వెన్ను బిక్షపతి కంప్యూటర్ ఆపరేటర్, ఎం.ఆర్.సి కేసముద్రం 21) చీర మురళి, సిఆర్పి, ఉప్పరపల్లి కాంప్లెక్స్ లు ఉన్నారు.ఈ కార్యక్రమం లో తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య, కేసముద్రం స్టేషన్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు బందెల రాజు, కల్వల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్, కె. చంద్రశేఖర్, వి.రాజశేఖర్, వివిధ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు గోపాల శ్రీధర్, బీరం జనార్ధన్ రెడ్డి, కీర్తి నాగయ్య, భద్రు నాయక్, గుండు సురేందర్, నరసింహా రాజు,భూక్య శ్రీను, వోమ సంతోష్, మండల రాజు,కె.శ్రీశైలం ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

## - సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్

**నర్సింహుల పేట సెప్టెంబర్ 4 సూర్య మేజర్ న్యూస్.** ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు గునిగంటి మోహన్.ఉమ్మడి మండల కమిటీ సమావేశం దాట్ల గ్రామంలో కొమ్మినేని వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగింది.మొదటగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్ పాల్గొని మాట్లాడుతూ. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయకుండా దాటవేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అలాగే రైతులకు అరకొరగా యూరియా పంపిణీ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తక్షణమే రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేయాలని అన్నారు ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కోసం ఆర్ గ్యారంటీలు హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికీ అమలు చేయలేదని అన్నారు అధికారంలోకి వచ్చిన మొదటి వారమే వృద్ధాప్య వికలాంగుల ఫినిషన్లో పెంచుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేయకపోవడం సోషనీయమని అన్నారు తక్షణమే రుణమాఫీ కానటువంటి రైతులకు రుణమాఫీ చేయాలని రైతులకు ఎరువులు విత్తనాలు ఉచితంగా సప్లై చేసి రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర ఎం ఎస్ పి మినిమం సపోర్ట్ ప్రైజ్ ను తక్షణమే అమలు చేయాలని పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి ఇవ్వాలన్నారు నేటికి స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించక పోవడం వల్ల గ్రామాలలో ఎక్కడి సమస్యలు అక్కడె పేరుకుపోగా పంచాయతీ కార్యదర్శులపై అదనపు భారాన్ని నెత్తిన పెడుతున్నారని దుయ్యబట్టారు.ప్రజావ్యతిరేక విధానాన్ని అవలం బిస్తున్నటువంటి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడల్ వంచేందుకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేకపోతే ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కొమ్మినేని వెంకటరమణ నర్సయ్య, మందుల యాకుబ్, బానోతు సర్వన్, బండి శ్రీనివాస్, కొమ్మినేని రామేశ్వరం, వెంకటయ్య,ధర్మారపు వెంకన్న,జెమిని,దుకాకుల లక్ష్మయ్య, రఘు,బిక్షం, తిరుపతయ్య, పద్మ, ఉప్పలమ్మ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేని కలిసిన 27 వార్డ్ సభ్యులు



**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** జనగామ శాసన సభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు ప్రమాదవశాత్తు గాయపడి తిరిగి కోలుకొని ప్రజాక్షేత్రం నందు సేవలు అందించడానికి విచ్చేసిన వారిని మర్యాద పూర్వక ఆత్మీయ పలకరింపు చేసిన భారత రాష్ట్ర సమితి జనగామ పట్టణ కార్యదర్శి డాక్టర్ జైన రమేష్ మరియు 27 వార్డు సభ్యులు. చింతల లక్ష్మి నారాయణ, శ్రీనివాస్,వేమల్ల రాజు, గాదె వెంకటేశ్వర్లు, బత్తోజు వీరాచారి, పెద్ది సత్యనారాయణ చారి,ప్రవీణ్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎం జె పి పాఠశాలలో గురుపూజోత్సవం




**ఆత్మకూరు సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):** దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మించబడుతుంది. అనగా టీచర్ లేని దేశాన్ని మనం ఊహించుకోలేము. ఏ రూపం లేని ఒక రాయిని శిల్పి ఎలా ఒక అద్భుతమైన రూపంగా మలుస్తాడో, ఒక టీచర్ కూడా తన విద్యార్తులను అంత చక్కగా తీర్చిదిద్ది దేశానికి అందిస్తాడు.ఏ మనో ఆకారం లేని మట్టిముద్ద లాంటి పిల్లలను సైతం మహిమాన్వితుడిగా చేయగల శక్తి ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే సొంతం. డాక్టర్లు, లాయర్లు, పోలీసులు,ఇంజనీర్లు, టీచర్లు, ఆఖరికి దేశ రాష్ట్రపతులు,ప్రధానులు సైతం ఉపాధ్యాయుల చేతిలో మలచబడినవాళ్లె. మరి ఇంతటి గొప్పనైన వృత్తిని కలిగిన టీచర్లను సన్మానించుకోవడం అంటే ఆ భరతమాతను సన్మానించుకున్నట్టే. అందుకే గొప్ప ఉపాధ్యాయుడు,తత్వవేత్త మరియు దేశ మొదటి ఉప రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం అయిన సెప్టెంబర్ 5వ తారీఖును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాము. ఈ రోజు ఎం జె పి పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయునులను పూలమాల వేసి మరియు శాలువా కప్పి సత్కరించి గౌరవించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని,వారి యొక్క సేవలను గుర్తుచేస్తూ ఉపన్యాస రూపంలో మరియు పాటల రూపంలో వ్యక్తపరిచారు.

# సవరించిన జీఎస్టీ 2.0 అమలు దేశ సాధారణ ప్రజల జీవితాల్లో ఊరట

## - ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం..



**కేసముద్రం,సెప్టెంబర్ 4:** దసరా,దీపావళి బహుమతిగా దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం సవరించిన జీ ఎస్ టీ 2.0 అమలు చేసిన నేపథ్యంలో కేసముద్రం మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి గాంధీ సెంటర్లో క్షీరాభిషేకం చేశారు. అనంతరం మండల శాఖ అధ్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ.. ఉన్నత స్థాయి పన్ను సంస్కరణలు దేశ ప్రజల జీవితాల్లో ఊరట, అభివృద్ధిని తీసుకువస్తు న్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ విజ్ఞత నేతృత్వం లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీ ఎస్ టీ 2.0 అనేది ప్రతి భారతీయుడి జీవితాన్ని ప్రభావితం చేసే విప్లవాత్మక సంస్కరణ అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పొదిల నరసింహ రెడ్డి, ఓలం శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిలు బొగోజు నాగేశ్వర చారి, ఉపేందర్,మండల ఉపాధ్యక్షులు కొండపల్లి మహేందర్ రెడ్డి , నాగరబోయిన చంద్రకళ, కార్యదర్శి జాటోత్ నరేష్ , బచ్చు లక్ష్మీ నారాయణ, లెంకలపల్లి శ్రీనివాస్ మల్యాల రాములు, పూర్ణకంటి భాస్కర్ , బండి వెంకన్న ,శ్రీను , రమేష్ నాయక్ , సురేష్ నాయక్ ,మంగ వెంకన్న, భూక్య విజయ్ ,జంగిటి అనిల్ ,సింగంశెట్టి మధుకర్ ,పరకాల మురళీ మైనారిటీ మోర్చా నాయకుడు మహమ్మద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విధంగా

# ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలి



### - ఎంపీడీవో శ్రీవాణి

**చెన్నారావుపేట సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య..** చెన్నారావుపేట మండలం లోని ఎం.పి.డి.ఓ. కార్యాలయం లో మండలం లోని ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం.పి.డి. ఓ. నల్ల శ్రీవాణి హాజరయ్యారు... కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సమాజం మార్పు ఉపాధ్యాయుల చేతిలో వుందని. భవిష్యత్ తరాలకు అవసరమయ్యే విధముగా విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని తెలిపారు. గురువారం మండలం లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు తీసుకున్న వారిలో పి.జగన్ మోహన్, కె.వెంకట రమణారావు,ఈ. సూరయ్య, ఎన్.శౌర్యులు, కె.రవి, . టీ.యాకయ్య, ఎన్.రవి, కె.శాంత కుమారి,ఏ.మాధురి, పి.శాంత మేరి ఉపాధ్యాయులు కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.పాపమ్మ, బి.ప్రభాకర రావు మరియు వివిధ పాఠశాలల నుండి వచ్చిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ,ఎం.ఆర్.సి.సిబ్బంది,సిఆర్పి లు , ఐ.ఈ.ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి



**భీమదేవరపల్లి, సెప్టెంబర్ 04 (మేజర్ న్యూస్ సూర్య):** హైకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్రంలో వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు సంవత్సరాలుగా గ్రామాలకు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో సమస్యలు పరిష్కారం కావడంలేదని, పంచాయతీ ఎన్నికలను వాయిదా వేయడం సరికాదని సూచించారు. హైకోర్టు తీర్పు ప్రకారం సెప్టెంబర్ 30 లోపు పంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలన కుంటుపడిందని, దీంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయని పేర్కొన్నారు. ఎన్నికలు నిర్వహించకపోవడం రాజ్యాంగ విరుద్ధమని, బీసీ రిజర్వేషన్ల సమస్య ఇప్పట్లో తేలేలా లేదని, వాటిని వేరుచేసి త్వరగా ఎన్నికలు జరిపించాలని కోరారు.

## వినాయకుని మండపం వద్ద మహిళలకు వస్త్ర దానం



**చెన్నారావుపేట సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** చెన్నారావుపేట.. మండల కేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గ్రామంలోని మహిళలకు వస్త్ర దానం కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. గ్రామానికి చెందిన కంది శంకర్ రెడ్డి వినోద దంపతుల కుమారుడు కంది విజయపాల్ రెడ్డి -స్వాతి దంపతులు 100 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. అలాగే కాలనీవాసులు గణపతి మండపం వద్ద కుంకుమార్చన పూజలు పురోహితుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పులి రమేష్ స్వప్న దంపతులు, ఇళ్ల సూరయ్య,గోడిశాల సురేందర్,ముదురు రమేష్, నరిగ శివరాజు, రాజు, చంద్రమౌళి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వరి వేస్తే.. ఉరే.. అన్న బీఆర్ఎస్ నాయకులకు

# రైతుల గురించి మాట్లాడే హక్కు లేదు

- రాజకీయ లబ్ధి కోసమే మాజీ ఎమ్మెల్యే ధర్నా డ్రామా..
- రైతులు ఆందోళన చెందవద్దు
- ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి

**శాయంపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య :** గత ప్రభుత్వంలో వరి వేస్తే.. ఉరే... అన్న బీఆర్ఎస్ నాయకులు నేడు రైతు సమస్యలపై మాట్లాడే హక్కు లేదని, రైతు బాధల గురించి బిఆర్ఎస్ నాయకులు మాట్లాడడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ మండల నాయకులతో కలిసి బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడారు. అంతర్జాతీయ సమస్యలు, నానో యూరియా వాడకం కోసం యూరియా కొరత ఏర్పడిందని తెలిపారు. కానీ రాజకీయ లబ్ధి పొందడం కోసం రైతులను అడ్డుపెట్టుకోవడం సమంజసం కాదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి హితవు పలికారు. తాలు,తేమ పేరుతో దోచుకోవడంతో పాటు రైతులపై అక్రమ కేసులు పెట్టించిన హీన చరిత్ర బీఆర్ఎస్ పార్టీదే అని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో శాయంపేట పిఎసిఎస్ లో లక్షల్లో అవినీతి జరిగిందని, అవినీతిపై అధికారులు కూడా పాలకవర్గానికి నోటీసులు అందజేశారని అన్నారు. వెంకటరమణా రెడ్డి నిజంగా రైతు సంక్షేమంపై చిత్తశుద్ధి ఉంటే అవినీతి సొమ్మును రికవరీ చేయించి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని సవాల్ విసిరారు. ధర్నా పేరుతో డ్రామాలు చేసి, ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. గత సీజన్ లో మండలంలో వెయ్యి టన్నుల యూరియా పంపిణీ చేస్తే ఈ సీజన్లో ఇప్పటికే సుమారు 13 వందల టన్నుల యూరియా పంపిణీ జరిగిందని చెప్పారు. పెద్ద రైతులు యూరియా బస్తాలు నిల్వ చేయడం వల్ల చిన్న, సన్నకారు రైతులకు బస్తాల కొరత ఏర్పడుతుందని, నిల్వ చేయకుండా సహకరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం రుణమాఫీ చేసి ,సన్నవడ్లకు బోనస్ ఇచ్చిందని గుర్తు చేశారు. తమ ఉనికిని చాటుకోవడానికి బీఆర్ఎస్ నాయకులు చెప్పే మాటలు నమ్మొద్దని, రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్, మాజీ సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి, నాయకులు చిందం రవి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, శానం కుమారస్వామి, రాజకుమార్, మారేపల్లి రాజు, బాసని మార్కండేయ, శంకర్, రమేష్, చంద్రయ్య,బాసని రవి, భాస్కర్, వినుకొండ శంకరాచారి, కటయ్య,సాదు నాగరాజు,రాము, కుమారస్వామి, సుధాకర్, పాల్గొన్నారు.



## ఎస్ ఆర్ ఎఫ్ ఫౌండేషన్ గురుబ్రహ్మ అవార్డు అందుకున్న పృధ్వి



**శాయంపేట, సెప్టెంబర్ 4, మేజర్ న్యూస్ సూర్య :** శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ ద్వారా 2025 - 26 సంవత్సరానికి గాను విద్యారంగంలో అత్యుత్తమ నాయకత్వ చతురత, విద్యారంగంలో ఉత్తమమైన సహకారం అందించిన విద్యాసంస్థలకు ఎస్ఆర్ఎఫ్ ఎక్సలెంట్ అవార్డు ను ఎస్ఆర్ఎఫ్ 22వ వార్షికోత్సవం మరియు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని నవోదయ పాఠశాల కరస్పాండెంట్ మామిడి పృథ్వి జయప్రకాష్ నారాయణ ఐఏఎస్ చేతుల మీదుగా హైదరాబాదులోని రవీంద్రభారతిలో అందుకున్నారు. ఈ సందర్భంగా జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ విద్యా సమాజాన్ని మార్చగలదని, ఇతర దేశాల మాదిరిగానే భారతదేశంలో కూడా మనం పెద్ద మార్పును ఆశించవచ్చని అన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులని నిజమైన విద్యతోనే అది సాధ్యమని తెలిపారు. అనంతరం పృధ్వి మాట్లాడుతూ అవార్డు రావడం తనకెంతో గర్వకారణం గా ఉందని, శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ తనకు అవార్డు ప్రకటించి అందజేయడం సంతోషకరమన్నారు.

# పలు గ్రామాల్లో నూతన అధ్యక్షులు ఎన్నిక



**- ముఖ్య అతిధిగా మండల అధ్యక్షుడు సిద్దన రమేష్**

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య** మండలంలోని పలు గ్రామాల్లో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ అన్నారు...చెన్నారావుపేట మండలం లింగపురం,కొనాపురం గ్రామాల్లో నూతన గ్రామ కమిటీ స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో, కమిటీల నియామకల్లో భాగంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ...ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు లింగపురం,కొనాపురం గ్రామాల అధ్యక్షులుగా మచ్చిక కుమారస్వామి, కల్లెపు రాజశేఖర్ కొనాపురం గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉప్పుల యూగేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.....ఈ సందర్భంగా ఆయా గ్రామాల అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామ కాంగ్రెస్ నాయకులు మా పై నమ్మకంతో అధ్యక్షులు గా అవకాశాన్ని ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకి కార్యకర్తలకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామం నుండి భారీ మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మోగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి ,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు,మండల ఉపాధ్యక్షుడు ఈర్యా నాయక్,మల్లారెడ్డీ, మండల కార్యదర్శి లు భూక్య మోహన్ నాయక్, చెవ్వ వెంకన్న, మాజీ ఎంపీటీసీ రమ బాయ్ మైబు సింగ్ రాథోడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహ రావులు, కుండే కుమారస్వామి, మల్లయ్య, లింగ చారి, సంపత్ ,కుండే రవి, కల్లెపు రవి, కల్లెపు హరికృష్ణ, గుండె రవి, కళ్లెపు రవి, కొట్టుకుల సంపత్, గడ్డం లింగమూర్తి,ఎడ్ల కోమాల్ రెడ్డి, ఇందూర్ కొమురయ్య, పైసా కొమ్మాల్,వెల్దె సదానందం, బుర్రి అశోక్,యూత్ నాయకులు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రచార కార్యదర్శి:మైదం రాకేష్,ఉప్పుల యుగేందర్, తాండ్ర సుకుమార్ ఈర నవీన్ పోచంపల్లి మహేష్, ప్రభాకర్ పైసా కొమ్మలు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి విద్యార్థి జీవీతంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైంది

**- చిర్ర శ్రీనివాస్**

నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య) ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకమైందనిచిర్ర శ్రీనివాస్అన్నారు.గురువారం మండలంలోని ఎంపీయూపీఎస్ నైనాల పాఠశాలలో ప్రధానోపాధ్యా యులుఏవి సంజీవరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు సమక్షంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులుచిర్రశ్రీనివాస్ విద్యార్థులకు టై,బెల్టు బహుకరించారు.చిర్ర శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తి ఎంతో గౌరవప్రదమైనదని ఉపాధ్యాయుడు తమ పాఠశాల లోఒకటవతరగతిలో చేరిన ఒకమట్టి ముద్దలాంటి విద్యార్థిని డాక్టర్,ఇంజనీర్ ,లాయర్, రాజకీయవేత్త ఎలా కావాలంటే అలా రూపుదిద్దగలిగే ఒక శిల్పిలాగా వర్ణించారు. ఉపాధ్యాయ వృత్తి సమాజంలో ఎంతో



విలువైనదని కొనియాడారు.గ్రామస్తులు ఒరుసు సమ్మయ్య పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఒరుసుసమ్మయ్య పాఠశాల సభాస్థలికి కావలసిన రేకుల షెడ్డు వేయిస్తానని మాట ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయబృందం సమ్మయ్యకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మంపాటి యాకయ్య, దండంపెల్లివెంకటసాయిలు బత్తినిఅజయ్, నలమాస సమ్మయ్య, ఉపాధ్యాయులు సోమయ్య, రాంబాబు, రాజు,రాకేష్, లోకేందర్, సునీల్ ఆఫీస్ సబార్డినేట్ సమ్మరీన్ లను ఘనంగా సన్మానించారు.

# అన్ని వృత్తులలో ఉత్తమమైనది ఉపాధ్యాయ వృత్తి

**- మండల విద్యాశాఖ అధికారి రాందాస్**

**- మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనసన్మానం....**



**నెల్లికుదురు సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్(సూర్య)** దేశ భవిష్యత్తుకు ఎంతోమందివిద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయవృత్తిసమాజంలో అన్నిటికంటే గొప్పనైనదని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు.గురువారంముందస్తుగాసర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో29 మందిఉపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన 29 మంది ఉపాధ్యాయులను వారు అందించే సేవలను గుర్తించి వారికి ఈ అవార్డు ప్రధానం చేసినట్లు తెలిపారు.ఉపాధ్యాయుడు తనుకొవ్వతిలా కరిగిపోతూవిద్యార్థులకు విజ్ఞానాన్ని ఇచ్చే మహోన్నత వ్యక్తిఅని అన్నారు.అనంతరం మండల ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు మెమొంటోలు,ప్రశంసాపత్రంతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వాణిశ్రీ ,ఉపాధ్యాయ సంఘం నాయకులు కొత్త నరసింహారెడ్డి,మండలరాజు, యాకయ్య,రంజిత్ కుమార్,ఎస్ చంద్రశేఖర్ వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజలలో పాల్గొన్న సమ్మి గౌడ్ చిలువేరు





**కేసముద్రం,సెప్టెంబర్ 4,:** కేసముద్రం మండలం చంద్రు తండా గ్రామ పంచాయతీకి చెందిన న్యూ శ్రీ సేవాలాల్ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్నేశ్వరుడు, అదేవిధంగా కేసముద్రం మున్సిపాలిటీ అమీనాపురంలో ఏర్పాటుచేసిన శ్రీ సిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వక్రతుండుని వద్దకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా వినాయకుల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో కాంగ్రెస్ మండల నాయకులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సమ్మి గౌడ్ మాట్లాడుతూ... నాపై అభిమానంతో మీరు నన్ను ఆహ్వానించి గణపతి పూజలో పాల్గొనేలా నాకు అదృష్టం కల్పించిన మీకు మీ గ్రామ ప్రజలకు ఆ గణనాథుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.అదేవిధంగా ఆయా గ్రామాల భక్తులు మాట్లాడుతూ.. మేము పిలవగానే మాపై ప్రేమతో వచ్చి విగ్నేశ్వరుడి పూజల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆ ఏకదంతుని కరుణాకటాక్షాలు మీకు మీ కుటుంబానికి నిండు నూరేళ్లు ఉంటాయని కోరుకుంటూ సమ్మి గౌడ్ కు శాలువాతో సత్కరించి సన్మానించారు..ఈ కార్యక్రమంలో లింగాల నర్సయ్య, వనజ, ఎర్రం శెట్టి మల్లేశం, ఎర్రం వెంకన్న,లింగాల ప్రశాంతి,సురేష్ నిఖిల్ అఖిల్,కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, లకావత్ సూక్య,బానోత్ లాలు, భూక్యా శ్రీనివాస్ నాయక్,బానోత్ అమీలాల్,బానోత్ రాజు, భానోత్ అశోక్, మాలోత్ భాస్కర్, లకావత్ మనోజ్, మాలోత్ బాలు, లకావత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు



**దేవరుప్పుల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలో ప్రభుత్వ ఆనుమతి లేకుండా ఇసుక రవాణా చేసినా, డంపింగ్ చేసినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ సృజన్ కుమార్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలింపు, విక్రయం చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని పొట్టిగుడ్డ తండా గ్రామానికి చెందిన నూనావత్ శ్రీను తండ్రి నరసింహ అనే వ్యక్తి తన ట్రాక్టర్ తో అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకొని ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా గురించి తెలిసిన ప్రజలు డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రోడ్ల అభివృద్ధికి సర్కార్ కృషి

## - ఏడు కోట్ల 65 లక్షలు నిధులు మంజూరు

**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ సూర్య,** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల అభివృద్ధికి సర్కార్ కృషి చేస్తుందని పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ సంపెల్లి నరసింగరావు,కాంగ్రెస్ జిల్లా నేత తక్కలపల్లి రాజు,మాజీ పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి లు చెప్పారు.గురువారం పార్టీ లీడర్లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు.మండలంలోని వేములపల్లి నుండి వెంకటేశ్వర్ల పల్లె మీదుగా మరిపెల్లి గూడెం వరకు వర్షాలతో రోడ్డు దెబ్బతిని గుంతల మయంగా మారింది. దీంతో హనుమకొండ నుండి బంగ్లా పెల్లి వరకు వచ్చే బస్సు సౌకర్యం నిలిచిపోయింది. అలాగే వేములపల్లి నుండి కాసులపాడు వరకు రోడ్డు బురదమయంగా మారడంతో అటువైపుగా వెళ్లే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని బురద రోడ్డుపై నాట్లు వేసి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. కాగా ఇట్టి విషయాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన ఆయన సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఆఫీసర్లతో మాట్లాడి ప్రజల సమస్యల పరిష్కారానికి,రోడ్ల అభివృద్ధికి మెయింటెనెన్స్ ఆఫ్ రూరల్ రోడ్స్ ( ఎం ఆర్ ఆర్ ) గ్రాంట్ నుండి ఏడు కోట్ల 65 లక్షల నిధులు మంజూరు చేశారు. నర్సింగాపూర్ నుండి వెంకటేశ్వర్ల పల్లె వరకు 84 లక్షలు, కాసులపాడు నుండి వేములపల్లి విలేజ్ వరకు 158 లక్షలు, అలాగే ముట్ల మొట్లపల్లి నుండి బంగ్లా పల్లి వయా వేములపల్లి,నర్సింగాపూర్ వరకు రోడ్ల రిపేర్ కు ఐదు కోట్ల 23 లక్షల 50 వేలు గ్రాంటును ఎమ్మెల్యే మంజూరు చేసినట్లు చెప్పారు.ఇట్టి వర్కులకు టెండర్ పిలిపించి వెంటనే పనులు ప్రారంభించేలా సంబంధిత ఆఫీసర్లతో ఎమ్మెల్యే మాట్లాడి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. హనుమకొండ నుండి రెగ్యులర్గా బంగ్లా పల్లె వరకు వచ్చే బస్సు సౌకర్యానికి సంబంధించిన విషయాన్ని సంబంధిత ఆర్టీసీ డిపార్ట్మెంట్ అధికారులతో మాట్లాడి బస్సు నడిచేలా ఎమ్మెల్యే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కగా రోడ్ల రిపేర్ కు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు ఆయా గ్రామాల ప్రజలు థాంక్స్ చెప్పారు.ఈ కార్యక్రమంలో చిట్యాల ఏఎంసి వైస్ చైర్మన్, మండల పార్టీ ప్రెసిడెంట్ ఆకుతోట కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, మొగుళ్ళపల్లి టౌన్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతాలలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



**ఇనుగుర్తి, సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):** 5 కోట్ల మంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలలో అంతరాలను తొలగించడం మరియు ఆరోగ్య సంరక్షణ, విద్య, అంగన్‌వాడీ, విద్యుత్ సౌకర్యాలు మరియు జీవనోపాధి అవకాశాలను మెరుగుపరచడం ద్వారా ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్న ధర్తి ఆబా జంజాతియా గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకంలో భాగంగా గురువారం విద్యుత్ అధికారులు ఇనుగుర్తి మండలంలోని రాము తండాలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ ప్రాజెక్టు డైరెక్టర్ వి.మోహన్ రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గిరిజన ప్రాంతాలలో దూరంగా ఉండి విద్యుత్ వాడే ఇండ్లకి,స్మశాన వాటికలకి, అంగన్వాడి కేంద్రాలకు,నల్లాల బావులకి విద్యుత్ అందించాలంటే విద్యుత్ పోళ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని కావున ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజేందర్ రెడ్డి, డివిజనల్ ఇంజనీర్ ఆపరేషన్ పి. విజయ్, డిఈఎం సునీత దేవి, ప్రాజెక్ట్ డిఈ మధ్రి రెడ్డి,ఏడిఈ ఎం. ఐలయ్య,ఏఈ కే. రాజు, లైన్మెన్ యశ్వంత్,పంచాయతీ కార్యదర్శి రాజు,విద్యుత్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జనగామ ఆరోగ్య జనగామ గా ఉండాలి




## - ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**జనగామ టౌన్ సెప్టెంబర్ 4 మేజర్ న్యూస్ సూర్య**

జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 16 మంది లబ్దిదారులకు 5,69,500/- లక్షల సిఎమ్అర్ఎఫ్ చెక్కుల పంపిని చేసిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం ఆరోగ్య జనగామ గా ఉండాలని కోరారు, నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ నీలిమ ఆసుపత్రి లో ఉచిత చికిత్స కోసం రావచ్చని అన్నారు. గత 4 సంవత్రాల నుండి లక్షల మందికి తమ ఆసుపత్రి లో పూర్తి ఉచితంగా కన్సల్టెషన్ మరియు అవసరమైన వారికి శాస్త్ర చికిత్స లు కూడా పూర్తి ఉచితంగానే అయ్యాయని కావున జనగామ నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యపరంగా ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని తెలియచేసారు

# నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసుల దాడులు



**దేవరుప్పుల సెప్టెంబర్ 04 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని పడమటి తండా (డి) లో గురువారం నాటుసారా స్థావరాలపై స్థానిక పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పడమటి తండా కి చెందిన గుగులోతు సక్రి భర్త పేరు సక్రు అనే మహిళ తన ఇంట్లో నాటుసారా తయారు చేస్తుందనే సమాచారం తెలుసుకుని దాడులు నిర్వహించగా ఈ దాడులలో నిలువ చేసిన 20 లీటర్ల పానకం దాన్ని ధ్వసం చేసి చట్టపరమైన చర్యల కోసం ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించడం జరిగిందని స్థానిక ఎస్సై సృజన్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో పోలీస్ కానిస్టేబుల్ లు రాకేష్ గౌస్ పాషా సిబ్బంది పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తిని తల్లిదండ్రులకి అప్పగింత



**ఆత్మకూరు సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య):** ఆత్మకూరు మండలంలోని గూడెప్పాడ్ పరిసర ప్రాంతంలో తిరుగుతున్న మతిస్థిమితం లేని వ్యక్తిని ఆత్మకూరు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన ఆత్మకూరు మండలం లో జరిగింది. వివరాలకు వెళితే మండలంలోని గూడెపహాడ్ పరిసర ప్రాంతంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతూ ఉంటే ఆత్మకూరు పోలీసులు అతనిని పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అతని విచారించగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో అతడు వేసుకున్న టీ షర్ట్ పై అతని పేరు అతని ఫోన్ నెంబర్ ఉండడంతో ఆత్మకూరు పోలీసులు అట్టి ఫోన్ నెంబర్ కు ఫోన్ చేయగా వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ కువచ్చి అతని పేరు అక్రమ్ షేక్ అతడి నివాస ప్రాంతం హైదరాబాద్ గా తెలపగా అతను కొద్ది రోజులుగా మతిస్థిమితం లేకుండా ఎక్కడ పడితే అక్కడ తిరుగుతున్నాడు అని చెప్పగా ఆ వ్యక్తిని పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పజెప్పడం జరిగిందని ఆత్మకూర్ సిఐ ఆర్ .సంతోష్ తెలిపారు.

# అక్కంపేటలో ఉచిత వైద్య శిబిరం



**ఆత్మకూరు సెప్టెంబర్ 04, మేజర్ న్యూస్ (సూర్య) :** మండలంలోని అక్కంపేట గ్రామం పోచమ్మ సెంటర్ వద్ద గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 76 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 20 మందికి బీపీ, 12 మందికి షుగర్ 26 మందికి ఇతర జబ్బులను గుర్తించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు . జ్వరంతో బాధపడుతున్న 11 మందికి రక్త నమూనాలు సేకరించి మందులను అంద చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్వాతి మాట్లాడుతూ గ్రామస్తులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రజలు ఆరోగ్యం క్షేనించినట్లయితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు కార్యక్రమంలో డాక్టర్ నర్సింగరావు. అనిల్ కుమార్ హెల్త్ సూపర్వైజర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.